


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :116 సోమవారం, ఆగష్టు 11, 2025, పేజీలు -20 వెల :5/-

## కమలం గూటికి గువ్వల

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రామచందర్ రావు



**హైదరాబాద్:** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు కమలం పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వం అందించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆదివారం (ఆగస్ట్ 10) గువ్వల జాయింగ్ కార్యక్రమం జరిగింది. గువ్వలతో పాటు అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన కొందరు నాయకులు కూడా బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.కాగా, గులాబీ బాస్ కేసీఆర్?కి సన్నిహితుడిగా పేరున్న గువ్వల బాలరాజు అనూహ్యంగా ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాజీనామా లేఖను కేసీఆర్?కు పంపించారు. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ హైకమాండ్ పట్టించుకోలేదని, పార్టీలో సరైన గుర్తింపు దక్కడం లేదని ఆయన ఆరోపించారు.

# ఓట్ చోరీ వెబ్ సైట్ ప్రారంభించిన రాహుల్ గాంధీ




**హైదరాబాద్:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. "వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా votechori.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు.



## మూడు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

2లో

## నేడు కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ భేటీ



**హైదరాబాద్:** నేడు కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ భేటీ కానుంది. కమిటీ ఛైర్మన్ మల్లు రవి అధ్యక్షతన సమావేశం జరగనుంది. తెలంగాణ కాంగ్రెస్‌లో వరుసగా జరుగుతున్న అంతర్గత కలహాలపైలతో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రధానంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. అదే విధంగా ఇవాళ మధిరలో నలుగురు మంత్రుల పర్యటించనున్నారు. రూ. 600 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు శంకుస్థాపన చేయనున్నారు.

## రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం



**ములుగు, ఆగస్ట్ 10:** దేవాదుల ప్రాజెక్ట్‌కు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. అయితే ఈ ప్రాజక్ట్ కారణంగా.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్‌లో మునిగిపోయే ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి.. సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు.రైతులకు న్యాయబద్ధమైన.. మానవీయ కోణంలో ఆలోచించి పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తమ హయాంలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన రిపోర్టును సంక్షిప్తం చేసిన ముగ్గురు అధికారులు కమిషన్ నివేదిక చూసి తాము నిర్ఘాంతపోయామన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయంలోనే అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.కాళేశ్వరంపై విచారణకు కమిషన్ ఆదేశిస్తే..గత పాలకుల అవినీతి, - మిగతా 2లో

## ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన




**హైదరాబాద్:** గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపై వస్తోంది. ముఖ్యంగా మూసీ నది, నాలాల పరివాహక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి అమీర్‌పేట్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. బుద్ధ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. స్థానికులకు వాటిని పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. బల్దియా అధికారులు, హైడ్రా అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ.. ఎక్కడా నీరు నిలిచిపోకుండా, వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ కు సూచించారు. బల్కంపేటలో, గంగూబాయి బస్తీలో స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.



## దసరా తర్వాత యాత్ర చేస్తా ఎమ్మెల్సీ కవిత

2లో

## అరేబియా సముద్రంలో రేపు, ఎల్లుండి భారత్, పాక్ నావికా విన్యాసాలు

-భారత నావికాదళ విన్యాసాలలో యుద్ధనౌకలు, యుద్ధ విమానాలతో కూడిన ప్రత్యక్ష విన్యాసాలు ఉండబోతున్నాయి.

2లో

## మోడీతో కలిసి మెట్రోలో ప్రయాణించిన సీఎం, డీకే శివకుమార్

-ఆర్‌వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య-2లో

## మాట తప్పేది లేదు.. మడమ తిప్పేది లేదు

-ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి పనికి హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు

**రాయపర్తి:** అన్నట్లుగా ఉంది ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సేవా భావం. ఇటీవల తండా బాట కార్యక్రమంలో భాగంగా సూర్య తండాలో పర్యటిస్తుండగా సీసీ రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోవడంతో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీనివాస్ రెడ్డికి విన్నవించగా వారు సమస్యను అతి త్వరలో తీరుస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నీరు రోడ్డుపై నిలిచిపోకుండా ఉండడానికి జెసిబి సహాయంతో పైప్ లైన్ వేశారు. దాంతో రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీటి సమస్య పరిష్కారమైంది. రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో తండా వాసులతో పాటు వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యావారని, అశుభ్రమైన పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తేవని గిరిజనులు వారి గోడును తెలిపారు. తమ బాగు కోసం పైపులైన్ చేసిన శ్రీనివాస్ రెడ్డికి గిరిజన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సూర్య సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీటీసీ మునావత్ వెంకన్న, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేయాలి

– ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్



**ముంబయి:** కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో చేసిన ఆరోపణలపై ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు. ఓట్ల దొంగతనంపై రాహుల్ ఇచ్చిన ప్రజెంటేషన్ గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత సరైన ఆధారాలతోనే ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తున్నారన్నారు. ఈవిషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. మహారాష్ట్రలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష మహావికాస్ అఘాడి(ఎంవీఏ) మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాహుల్ అడిగే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పి తీరాలని అన్నారు. ఇండియా కూటమి నేతలకు రాహుల్ ఏర్పాటుచేసిన ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరైన శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే చివరి వరసలో కూర్చోవడాన్ని కూడా బీజేపీ వివాదంగా మార్చాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజెంటేషన్ సమయంలో టీవీ స్క్రీన్ సరిగ్గా కనిపిస్తుందనే ఆలోచనతో తాను, ఫరూఖ్ అబ్దుల్లా, కర్నాటక సీఎం సిద్ధరామయ్య కూడా వెనక వరుసలోనే కూర్చున్నామని అన్నారు. ఇందులో వివాదం చేసే విషయం ఏముందని ప్రశ్నించారు. మరోవైపు సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇండియా బ్లాక్ నేతలు ఇంకా ఓ అభిప్రాయానికి రాలేదని వెల్లడించారు.

**బీజేపీ కూటమితో కలిసే ప్రసక్తే లేదు**

మహారాష్ట్ర రాజకీయాల్లో పవార్, ఠాక్రేల పేర్లకు ఉన్న ప్రాధాన్యం గురించి తెలిసిందే. ఇటీవల ఠాక్రే సోదరులు తిరిగి కలుసుకున్నట్లే.. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత అజిత్ పవార్ తో చేతులు కలపనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ముంబయిలో పవార్ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమంలో ఇరువురు నేతలు కలిసి పాల్గొనడంతో ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శరద్ పవార్ స్పందిస్తూ.. అవన్నీ తప్పుడు ప్రచారాలని తోసిపుచ్చారు. బీజేపీ నేతృత్వంలోని కూటమికి తాను ఎప్పటికీ మద్దతివ్వనని స్పష్టం చేశారు.

## వేములవాడ మునుపెన్నడూ లేనంత అభివృద్ధి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

వేములవాడ స్థానికుడే ఎమ్మెల్యే కావడంతో ప్రజల ప్రతి సమస్యపై పూర్తి అవగాహన కలిగిన ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. పల్లె పల్లెకు రహదారులు, ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, రైతులకు సాగునీరు సకాలంలో సహాయం, యువతకు ఉపాధి ప్రతి రంగంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ మార్పు, ఈ వేగం కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతు వల్లే సాధ్యమైందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుపై ప్రశంసల జల్లు కురిపించిన నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడను రాష్ట్రంలోనే అభివృద్ధి మోడల్‌గా నిలపడం లక్ష్యమని స్పష్టం చేశారు.

# దసరా తర్వాత యాత్ర చేస్తా: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: తెలంగాణకు కొంగు బంగారం.. ప్రకృతి ఇచ్చిన వరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి ఆఫీస్‌లో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి ఏరియా మినీ ఇండియాగా మారిందని అన్నారు. తెలంగాణ వచ్చాక సింగరేణిలో పనిచేస్తున్న వారికి డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం 40 వేల మంది ఉద్యోగులు సింగరేణిలో పనిచేస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 18 నుంచి 20శాతం వరకు బొగ్గుమాత్రమే వెలికితీశాము. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో అండర్ గ్రౌండ్ మైన్స్ ఓపెన్ చేయాలి. హెచ్ఎంఎస్‌తో కలిసి సింగరేణి జాగృతి పనిచేస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం పనిచేస్తామని అన్నారు.సింగరేణిలో అంతర్గత ఉద్యోగాలను భర్తీ చేయాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. సరైన వేతనాలు ఇవ్వాలి. ఈ డిమాండ్ల అమలు కోసం దసరా తర్వాత సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో జాగృతి, హెచ్ఎంఎస్ కలిసి యాత్ర చేస్తామని కవిత కీలక ప్రకటన చేశారు.

# మూడు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

హైదరాబాద్:
దేశ ప్రధానమంత్రి మోడీ బెంగళూరులో పర్యటిస్తున్నారు. ఆదివారం కేఎస్ఆర్ రైల్వే స్టేషన్ నుండి మూడు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో బెంగళూరు–బెళగావి, మాతా వైష్ణోదేవి కాత్రా–అమృత్సర్, నాగ్‌పూర్–పుణే వందే భారత్ రైళ్లు ఉన్నాయి. తరువాత, ఎలక్ట్రానిక్ నగరాన్ని బొమ్మనహళ్లితో అనుసంధానించే ఎల్లో లైన్ మెట్రో సేవను ప్రధానమంత్రి ప్రారంభించారు. బెంగళూరు–బెళగావి వందేభారత్ రైలులో ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్నం తరువాత రెండు కారిడార్లతో కూడిన నమ్మ మెట్రో మూడవ దశకు మోడీ పునాది రాయి వేస్తారు.

# రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం

-మొదటిపేజీ తరువాయి
అసమర్థత కారణంగానే కూలిపోయిందని చెప్పారని తెలిపారు. ఈ రిపోర్ట్ తాను కానీ.. సీఎం రేవంత్ రెడ్డి కానీ ఇవ్వలేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని మంత్రి ఉత్తమ్ కుండబద్దలు కొట్టారు. ప్రాజెక్ట్ నిర్మించి.. కూల్చి మళ్ళీ మేమే కడతామంటే ఎలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిని మూడు బ్యారేజీల్లో నిలువ ఉంచ వద్దని ఎన్‌డీఎస్‌ఏ గతంలోనే స్పష్టం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.దఅయినా నీటిని విడుదల చేస్తే గ్రామాలు కొట్టుకు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తుమ్మడిహాట్టి ప్రాజెక్ట్ నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. ఇక ఏపీలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్మించి తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌కు తాము పూర్తి వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేశామని ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ అంశంలో తాము చట్టపరంగా.. న్యాయ పరంగా ముందుకు వెళతానని మంత్రి ఉత్తమ్ వివరించారు

# మోడీతో కలిసి మెట్రోలో ప్రయాణించిన సీఎం, డీకే శివకుమార్

హైదరాబాద్:



కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఆదివారం బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ మోడీని పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రాజెక్టు వివరాలను ప్రధానికి వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు.

# అరేబియా సముద్రంలో రేపు, ఎల్లుండి భారత్, పాక్ నావికా విన్యాసాలు




న్యూఢిల్లీ, ఆగష్టు 10 :
ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రవాద దాడి, భారతదేశ తదుపరి ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇండియా, పాకిస్థాన్ దేశాల మధ్య నావెల్ ఎక్సర్‌సైజెస్ జరుగనున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల మధ్య రేపు, ఎల్లుండి(ఆగష్టు 11, 12 తేదీల్లో) ఆరేబియా సముద్రంలో ఈ విన్యాసాలు జరుగనున్నాయి. ఈ విన్యాసాల్ని ఇరు దేశాల రక్షణ వర్గాలు ధృవీకరించాయి. Indian-navy.jpgజారీ చేసిన నోటీసు టు ఎయిర్‌మెన్ ప్రకారం, భారత నావికాదళం గుజరాత్‌లోని పోర్‌బందర్, ఓఖా తీరాల వెలుపల విన్యాసాలు నిర్వహిస్తుంది. పాకిస్తాన్ నావికాదళం అదే తేదీలలో దాని ప్రాదేశిక జలాల్లో విన్యాసాల్ని నిర్వహించనుంది. అయితే ఇరు దేశాల నావికా విన్యాసాలు దగ్గరగా ఉండటం, దాదాపు 60 నాటికల్ మైళ్ల దూరంలోనే ఇరు దేశాలు తమ శక్తిసామర్థ్యాల్ని ప్రదర్శిస్తుండటం విశ్లేషకులలో ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఈ విన్యాసాలు అరేబియా సముద్రంలో ఇరుదేశాల నావికా కార్యకలాపాలు, వ్యూహాత్మక ఎత్తుగడలకు కీలకమైన భూమిక పోషిస్తాయి. ఇది భారత, పాకిస్తాన్ సముద్ర భద్రతా ప్రయోజనాలకు కీలకమైన ప్రాంతం. భారత నావికాదళ విన్యాసాలలో యుద్ధనౌకలు, యుద్ధ విమానాలతో కూడిన ప్రత్యక్ష విన్యాసాలు ఉండబోతున్నాయి. అదే సమయంలో పాకిస్తాన్ విన్యాసాలు తమ సంసిద్ధతను సమాంతరంగా ప్రదర్శించే అవకాశం ఉంది. ఈ విన్యాసాలు ప్రామాణిక కార్యాచరణ శిక్షణలో భాగమని రెండు నావికాదళాలు చెబుతున్నాయి.

# కబ్జాలపై ఫుల్ ఫోకస్: మంత్రి పొన్నం

హైదరాబాద్, ఆగస్ట్ 10:
తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వర్షాలు, వరదలపై ప్రజలకు ఎప్పటికప్పుడు మెసేజ్‌ల ద్వారా అలర్ట్ ఇస్తున్నామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ మహా నగరంలో ఏర్పడిన సమస్యలపై ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం విలేకర్లతో మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ లోపల వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వరదలు, ఇబ్బందులు అనేవి ఇవాళ ఒక్క రోజే ఏర్పడిన సమస్య కాదని ఆయన పేర్కొన్నారు. 1931 జనాభాకు అనుగుణంగా పెట్టిన వ్యవస్థ నేటికీ పని చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో తాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, హైడ్రా, వాటర్ బోర్డ్, ట్రాఫిక్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో 84 పూర్తయ్యాయన్నారు మంత్రి పొన్నం. మిగిలిన పాయింట్స్ పై చర్యలు సైతం తీసుకుంటామని చెప్పారు. అయితే ప్రభుత్వం ఎంత చేస్తున్నా.. ప్రజల వైపు నుంచి సహకారం సైతం కావాలన్నారు. ఇక నగరంలోని అన్ని ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ పాయింట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక, నగరంలో కబ్జా, ఆక్రమణలపై స్పెషల్ ఫోకస్ పెట్టామని తెలిపారు. హైడ్రాకు అధికారం ఇచ్చి.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రకృతి వల్ల జరుగుతుంది కాబట్టి అందరం కలిసి పని చేసేందుకు సిద్దంగా ఉన్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రజల కోసం అప్రమత్తంగా పని చేయాలని అధికారులకు ఈ



సందర్భంగా మంత్రి సూచించారు. వర్షం నీళ్లు వృథా కాకుండా.. వాటిని పరిరక్షించాలన్నారు. వర్షపు నీటి సంరక్షణపై దృష్టి సారించాలని నగరంలోని అపార్ట్‌మెంట్ వాసులకు ఆయన సూచించారు. దీని వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి ఎండాకాలంలో ఆ నీరు తిరిగి మనకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం వివరించారు.

# మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుంది : జగదీష్ రెడ్డి

సూర్యాపేట :
మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను లేవనీయకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అరెస్ట్ కోసం కాంగ్రెస్ తాపత్రయపడుతోందని తెలిపారు. రేపటి తెలంగాణ కేసీఆర్ దేనని తెలిసే.. ఇరు పార్టీలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని విమర్శించారు. కేసీఆర్‌ని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ వల్ల కావడం లేదని, సీబీఐకి అప్పగిస్తే తాము అరెస్ట్ చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పోటీ పడుతున్నారని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గల్లీ నాయకులకు ఢిల్లీ ప్రమోషన్లు వస్తే.. ఇలాంటి పనులే చేస్తారని ఎద్దేవా చేశారు. వారికి ప్రమోషన్లు రావడం వల్లే రాష్ట్ర ప్రజలకు కష్టాలొచ్చాయని చెప్పుకొచ్చారు. మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమపడుతుందని విమర్శించారు. ప్రధాని మోదీ పని అయిపోయిందని, ఇతరుల ఆక్సిజన్ మీద నడిచే పార్టీ బీజేపీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో దమ్ముంటే కుటుంబంతో బండి సంజయ్ గుడిలో ప్రమాణం చేయాలని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు.



# దంచికొడుతున్న వర్షం.. నగరంలో పలు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్:
నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్, రామాంతపూర్, పీర్జాదిగూడ, కుత్బుల్లాపూర్, బహదూర్‌పురాలో వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. అలాగే నగరంలో ఇవాళ సాయంత్రం 6 గంటల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ అయిన సంగతి తెలిసిందే. అలాగే రానున్న 3 గంటల్లో నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నగరంలో కురుస్తున్న భారీ




వర్షాలకు అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో అమీర్‌పేట్, మైత్రివనం వద్ద వాటర్ లాగింగ్ పాయింట్స్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని అధికారులు చెబుతున్నారు. కాగా, అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలోని 8 జిల్లాలకు ఆరెంజ్, 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, నిర్మల్, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# కొండా మురళితో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమావేశం.. ఎందుకంటే

హైదరాబాద్, ఆగస్టు 10:
కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ (Congress Disciplinary Committee) పిలుపు మేరకు గాంధీ భవన్‌కు ఇవాళ(ఆదివారం) ఆ పార్టీ సీనియర్ నేత కొండ మురళీ వచ్చారు. తనపై వచ్చిన ఫిర్యాదులపై క్రమశిక్షణ కమిటీకి లిఖితపూర్వకంగా కొండా మురళీ సమాధానం ఇచ్చారు. కొండా మురళీ లేఖపై కమిటీ కొన్ని వివరాలు అడిగింది. ఈ సమావేశం అనంతరం మీడియాతో మల్లు రవి మాట్లాడారు. రెండు గంటల పాటు సమావేశం జరిగిందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలపై చర్చ చేశామని చెప్పుకొచ్చారు. అనిరుధ్ రెడ్డి అంశంపై చర్చించామని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అంశంపై ఇంకా చర్చ జరగలేదని చెప్పారు. రాజ్ గోపాల్ రెడ్డిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని మల్లు రవి పేర్కొన్నారు.

**మా రక్తంలో కాంగ్రెస్ ఉంది: కొండా మురళి**

తమ రక్తంలో కాంగ్రెస్ ఉందని ఆ పార్టీ నేత కొండా మురళి తెలిపారు. కాంగ్రెస్‌లో తప్పా వేరే పార్టీలో తాము ఇమడలేమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హై కమాండ్ ఏ ఆదేశం ఇచ్చినా పాటిస్తానని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. స్థానిక



సంస్థల ఎన్నికల్లో కలిసి పని చేయాలని క్రమశిక్షణ కమిటీ ఆదేశించిందని కొండా మురళి పేర్కొన్నారు.

# ఇండిగో ఎయిర్ లైన్స్‌కు లక్షన్నర జరిమానా



హైదరాబాద్: ఓ ప్రయాణికురాలికి అపరిశుభ్రమైన, అసౌకర్యవంతమైన సీటును కేటాయించినందుకుగాను ఇండిగో ఎయిర్ లైన్స్‌కు ఢిల్లీ వినియోగదారుల ఫోరం రూ. 1.5 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని సదరు ప్రయాణికురాలికి చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఈ ఏడాది జనవరి 5వ తేదీన తాను ప్రయాణించిన బాకు–న్యూఢిల్లీ ఇండిగో విమానంలో తనకు అపరిశుభ్రమైన సీటు కేటాయించినట్లు పింకీ అనే మహిళ ఢిల్లీలోని వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు._దీని వల్ల తాను శారీరకంగా, మానసికంగా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ఫిర్యాదుపై విచారణ జరిపిన కమిషన్ ప్రయాణికురాలు ఎదుర్కొన్న అసౌకర్యం, మానసిక వేదనకు పరిహారం చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి ఆమె ఖర్చు చేసిన రూ.25,000 కూడా చెల్లించాలని పేర్కొంది. అయితే.. ఈ ఆదేశాలను ఇండిగో వ్యతిరేకించింది. ప్రయాణికురాలికి కేటాయించిన సీటు సరిగ్గా లేకపోడంతో ఆమె అభ్యర్థన మేరకు తాము వేరే సీటు కేటాయించినట్లు తెలిపింది. అనంతరం ఆమె సౌకర్యవంతంగా తన ప్రయాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొంది. అయినప్పటికీ వినియోగదారుల ప్రయాణ సమాచారాన్ని తెలిపే అంతర్గత కార్యాచరణ రికార్డులలో భాగమైన సిట్యువేషన్ డేటా డిస్‌ప్లే నివేదికను సమర్పించడంలో ఎయిర్‌లైన్స్ విఫలమైనందున జరిమానాను చెల్లించాల్సిందేనని వినియోగదారుల ఫోరం స్పష్టం చేసింది.

# హెచ్‌సీఏ వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీలపై సీఐడీకి ఫిర్యాదు




హైదరాబాద్
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజుపై హెచ్‌సీఏ మాజీ కోశాధికారి చిట్టి శ్రీధర్ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఆ ఇద్దరూ మల్టీపుల్ క్లబ్ ఓవర్‌షిప్ ప్రయోజనాలతో హెచ్‌సీఏ ఎన్నికల్లో గెలుపు సాధించారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐడీతో పాటు అంబుడ్స్‌మన్‌కు కూడా చిట్టి శ్రీధర్ ఫిర్యాదు చేశారు. బసవరాజు 2022 వరకు కమర్షియల్ ట్యాక్సెస్ క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత దల్జీత్ సింగ్ కుటుంబానికి చెందిన అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా 2023లో బాధ్యతలు చేపట్టారు. దల్జీత్ సింగ్ కుటుంబం ఆధ్వర్యంలో అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్, ఖాల్సా క్లబ్‌లు నడుస్తున్నాయి. గతంలో మల్టీపుల్ క్లబ్ ఓనర్‌షిప్ నిబంధనల ఉల్లంఘనతో 57 క్లబ్బులపై జస్టిస్ లావు నాగేశ్వరరావు వేటు వేశారు. అదే రూల్ ప్రకారం.. దల్జీత్ సింగ్ కుటుంబానికి సంబంధించిన క్లబ్‌లపైనా వేటు వేయాలని చిట్టి శ్రీధర్ తన ఫిర్యాదులో కోరారు. ఆ రెండు క్లబ్‌ల నుంచి హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీ పోస్టులు దక్కించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా ఎన్నికైన హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేసి.. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని చిట్టి శ్రీదర్ డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్‌కు అందిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు చిట్టి శ్రీధర్ నుంచి సమాచారం సేకరించారు.

# ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం

**-కె ఆర్ ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాలలో విస్తీర్ణంలో జవహర్ నవోదయ విశ్వవిద్యాలయం**
**-శాశ్వత భవనం నిర్మాణానికి 50 కోట్లు మంజూరు**
**-ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి రూ 16.89 కోట్లు మంజూరు**
**-మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు**

కోదాడ : ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక )

మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటామని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం ఎర్నేని బాబు కోదాడ పట్టణ పరిధిలోని 12వ వార్డు నందు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అభివృద్ధి ధ్యేయంగా కోదాడ పట్టణ కె.ఆర్ ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో జవహర్ నవోదయ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి 50 కోట్ల నిధుల తో ఏర్పాటు,16.89 కోట్ల



కోదాడ ఆర్టీసీ బస్టాండ్ నూతన నిర్మాణానికి నిధులు మంజూరు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రెండు నియోజకవర్గాలు నేడు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందుతూ రెండు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అవినీతికి వ్యతిరేకంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు నియోజకవర్గ ప్రజల గుండెల్లో



ఎప్పటికి ఉంటారన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు మూడున్నర కోట్లతో సిటీ స్కాన్ పరికరం కూడా మంజూరు చేయించారని ఇకపై పేద ప్రజలకు వేల రూపాయల ఖర్చు తగ్గి ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేటర్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. కోదాడ వార్డు ల్లో ఏ సమస్యలు ఉన్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నలజాల శ్రీనివాసరావు, ఖాజా, చందా నిర్మలా, వేమూరి విద్యా సాగర్, అనీల్, చామర్తి బ్రహ్మం,రావెళ్ళ కృష్ణారావు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)
ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం :

శనివారం రోజంతా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు వివాహాలు, నిశ్చితార్థాలు, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్‌లోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నేలకొండపల్లి చెరువుమాధారం గ్రామానికి చెందిన ఈవూరి రామిరెడ్డి కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఏదులాపురం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల శ్యామసుందర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఖమ్మం సూర్యతేజ ప్రైమ్ హోటల్‌లో సాంబశివ రెడ్డి మనుమడు నిశ్చితార్థం, గోపాలపురం గ్రామంలో బాణోత్ వెంకన్న కుమార్తె వివాహం, రఘునాధపాలెం వి. వెంకటాయపాలెంలో ఇటీవల వివాహం అయిన ధరావత్ శంకర్ నాయక్ కుమార్తె దంపతులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండలంలో జన్నారెడ్డి



నర్సింహారెడ్డి భార్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, దమ్మపేట మందాలపల్లిలో సాయిల నర్సింహారావు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే మండలంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జెట్టి బాబూరావు కుమారుని వివాహానికి హాజరయ్యారు. పాల్వంచ ప్రశాంత్ కాలనీలో తుమ్మల శివారెడ్డి కుమారుని వివాహం, సీతారాంపట్నంలో మేదరమెట్ల వెంకటేశ్వర్లు మృతి పట్ల పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లోతువాగులో అనారోగ్యంతో ఉన్న తూము చౌదరిని



పరామర్శించారు. చుంచుపల్లి విద్యానగర్ కాలనీలో కోనేరు చిన్ని మేనత్త మృతి పట్ల సంతాపం తెలిపారు. వైరా శబరి గార్డెన్స్‌లో చావా శ్రీనివాసరావు కుమారుని వివాహ రిసెప్షన్, ఖమ్మం లక్ష్మీ గార్డెన్స్‌లో మూలగండ్ల రమేష్ కుమార్తె వివాహం, స్వర్ణభారతి కళ్యాణమండపంలో బత్తుల బసవయ్య కుమార్తె వివాహ విందులో పాల్గొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# మైనారిటీల హక్కుల సాధన కోసం చట్టానికి లోబడి కృషి చేస్తా

**- ప్రధాన కార్యదర్శి సలీం షేక్**

నార్సింగి ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జమీయతె ఉలేమా హింద్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో జమీయతె ఉలేమా హింద్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ కేంద్రంలోని జామియా మస్జిద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడిగా ముహమ్మద్ చాంద్ పాషా ఖురేషీ,ప్రధాన కార్యదర్శి గా సలీం షేక్,ఉపాధ్యక్షులుగా చాంద్ పాషా,ఫజల్,అబ్దుల్ వాహెద్,జాకీర్ కోశాధికారిగా బాఖర్ పాషా,కార్యదర్శి గా సిద్దిక్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సలీం షేక్ మాట్లాడుతూ తమ పై నమ్మకాన్ని ఉంచి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.తమ పై ఉంచిన నమ్మకాన్ని నిలుపు కుంటామని రాజ్యాంగ బద్ధంగా మైనారిటీలకు చెందాల్సిన హక్కుల సాధన కోసం చట్టానికి లోబడి కృషి చేస్తానని అన్నారు.మండల మైనారిటీ సోదరులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు మౌలానా ఖాజీ మసియుద్దీన్,ప్రధాన కార్యదర్శి హాఫిజ్ ఖుత్బుద్దీన్,ఉపాధ్యక్షుడు మౌలానా అజీముద్దీన్ సబీలి,సభ్యులు మౌలానా అజీముద్దీన్ హుస్సామీ,అల్హాజ్ రబ్బానీ,ముఫ్తీ షాకిర్,వార్డు సభ్యుడు ఫరీద్,గౌస్,ముక్తార్,రహీం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

సంగారెడ్డి ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం...



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ సంగారెడ్డి సిపిఎం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఆదివారం నిరసన జరిగింది. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆడినర్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా హామీ ఇవ్వడంతో 42 శాతం బీసీలకు తప్పకుండా ఇవ్వవలసిందేనని లేదంటే బిజెపి కూడా వ్యతిరేక పార్టీ అని ఆయన విమర్శించారు. ఏ పార్టీలు ఉన్నా ఏ పార్టీలు పోయినా బీసీ రిజర్వేషన్లు మాత్రం అలాగే ఉంటాయి కాబట్టి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీలు అంతేమందు ఉంటారు కాబట్టి వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. ఒకవేళ ఈ ప్రభుత్వం వచ్చినా కంపల్సరీ బీసీ రిజర్వేషన్లు 42% అమలు చేసిన తప్పదని ఇలాంటి వాగ్దానాలు చేసినందుకు మరి వారు క్షమాపణ అవుతారా మీరు క్షమాపణ కోరుతారని వారు డిమాండ్ చేశారు.

# గరీబోళ్లకు అండగా ఇందిరమ్మ రాజ్యం

**-ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో నా చిన్న కొడుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది**
**-మళ్లీ ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో నా పెద్ద కొడుకుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది**
**-ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సంతోషం**
**-అనాడైనా ఈనాడైనా ఎప్పుడైనా పేద ప్రజలకు ఇందిరమ్మనే పెద్ద దిక్కు**

వేములవాడ రూరల్, ఆగస్టు,10, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ



సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ రాజ్యంలో తన చిన్న కొడుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై అదే



ఇంట్లో ప్రస్తుతం ఉంటున్నారని, మళ్లీ ఇన్ని సంవత్సరాలకు ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే తన పెద్ద కొడుకుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

# “దొంగతనం బైక్ రికవరీ-సిబ్బందికి అభినందించిన ఎస్పై!

ఎల్లారెడ్డి, ఆగస్టు10(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు నివారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టు దగ్గర కానిస్టేబుల్స్ అజార్,శ్రీకాంత్,తాడ్వాయి కానిస్టేబుల్ ఇర్ఫాన్ విధుల్లో ఉండగా రాత్రి సుమారు 3:30 నుండి 4:00 గంటల మధ్యలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యక్తిని వెహికిల్ చెకింగ్ చేశారు.చెకింగ్ చేయగా అతని పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి విచారణ జరిపారు.విచారణలో భాగంగా అతడు కామారెడ్డి పట్టణం నుండి ఒక బైక్ దొంగిలించి వెళ్తున్నాడని తెలిపారు.వెంటనే ఆ బైక్‌ను రికవరీ చేసి యజమానులకు సమాచారం అందించారు.ఈ సంబంధంగా కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదై ఉండటంతో సంబంధిత పోలీసులకు సమాచారం ఇచ్చి,దొంగను వారికి



అప్పగించారు.దొంగతనాల నివారణ కోసం రాత్రంతా జాగ్రత్తగా నాకాబంది,వెహికిల్ చెకింగ్ మరియు పెట్రోలింగ్ నిర్వహించిన సదాశివనగర్ పోలీస్ సిబ్బంది అజార్,శ్రీకాంత్,ఇర్ఫాన్‌లను ఎస్పై




పుష్పరాజ్ అభినందించారు.చురుకైన విధుల నిర్వహణ వల్ల ఒక దొంగతనం కేసు బయటపడడమే కాకుండా,దొంగకు శిక్ష పడేలా చర్యలు తీసుకోగలిగామని ఎస్పై తెలిపారు.

# ఘనంగా శ్రావణ మాస బోనాలు

**-గ్రామ దేవతలకు బోనాలు చెల్లించిన గ్రామాలు**





మోతె , ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

ఆదివారం మండలం కేంద్రం తో పాటు రావి పహాడ్ , సర్వారం , గ్రామాలలో అనాదిగా వస్తున్న సాంప్రదాయ పండుగలలో ఒకటైన గ్రామ దేవతలను పూజించటం బోనాలు చెల్లించటం కొబ్బరి కాయలను కొట్టడం , కోడి పుంజుల ను , మేక పోతులను బలి ఇవ్వడం పసుపు కుంకాలను అర్పించడం అనంతరం ఊరి బయట చెట్ల కింద వంటలు చేసుకొని బంధువులను పిలుచుకొని కుటుంబ సమేతంగా వన భోజనాల తంతు ముగించుకొని శ్రావణ మాసం లో గ్రామ దేవతలను గ్రామ , గ్రామాన ముత్యాలమ్మ , పండుగ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాజీ జడ్పి టి సి పందిళ్ళ పల్లి పుల్లారావు , మాజీ సర్పంచ్ శ్యామలేటి కోటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సుధాకర్ రెడ్డి , కోట మధు సూధన్ రెడ్డి , నోముల వెంకన్న , తండు సతీష్ , చందుపట్ల నాగయ్య , అన్నం వెంకట్ రెడ్డి , వినీష్ రావు , తిరుమల రావు , నల్లాల శ్రీను

# పొరపాటున కాలు పెడితే గుంటలోకే

ఏన్కూర్( తెలంగాణ పత్రిక) ఆగస్టు 10





మండల పరిధిలో పశువుల వైద్యశాల పక్కన దారి లో సిమెంట్ బొంగ పగిలి పెద్ద గుంట గా మారింది నిత్యం ప్రజలు ఈ రోడ్డు మార్గం లో ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు తిరగటం తో ఇబ్బందిగా మారిందని ప్రజలు చెబుతున్నారు, కాలినడకన నడిచే చిన్నపిల్లలు స్కూల్ కి వెళ్లే ఈ రోడ్డు మార్గం నుంచి వెళ్లాలి. పొరపాటున వర్షాకాలంలో నీరు చేరి పగిలిన సిమెంటు బొంగ పై కాలు పెడితే ప్రమాదకరమని ప్రజలు తమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రమాదం జరగక ముందే త్వరగా పనులు చేపట్టాలని, ప్రజల పట్ల నిర్లక్ష్యం వద్దని ఇప్పటికే సిమెంట్ బొంగ పగిలి చాలా రోజులు అయింది అని గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా స్పందించి త్వరగా మరమ్మతులు చేయాలని అధికారులని గ్రామ ప్రజలు కోరారు.

# ముళ్ళ చెట్లతో నిండిన సాగర్ కాలువ పట్టించుకోని సిబ్బంది

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్టు10



తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామం నుంచి పినపాక వైపు వెళ్తున్న సాగర్ కాల్వలో నీరు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది కాల్వ మొత్తం ముళ్లపొదలతో నిండి ఉండడంతో దిగువన ఉన్న రైతులకు నీరు చేరుకోవడం కష్టంగా మారింది పంట సమయం దగ్గరైన నేపథ్యంలో అధికారులు నీళ్లు వదిలే సమయం ఆసన్నమైన కాలువలో చెత్త తొలగించని సిబ్బందిపై దిగువ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు ప్రభుత్వం నీరు విడుదల చేస్తున్న కాల్వ సరిగ్గా లేకుండా ఉండటంతో దిగువన ఉన్న రైతులకు నీరు చేరుకోవడం లేదు దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్య తీసుకుని కాల్వపై ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి దిగువ రైతులకు నీరు అందేలా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# ‘మొక్కజొన్నలో కలుపు నివారణకు అషిటాక ప్రారంభం’

**-హంగామాగా ప్రారంభించిన కంపెనీ ప్రతినిధులు.**

ఎల్లారెడ్డి, ఆగస్టు10(తెలంగాణ పత్రిక):



మొక్కజొన్న రైతులను కలుపు కష్టాల నివారణ కొరకు గోద్రెజ్ కంపెనీ నూతనంగా అషిటాక మందును కంపెనీ ప్రతినిధులు ఆదివారం అట్టహాసంగా సదాశివనగర్ మండలం మర్కల్ అశోక్ కల్యాణ వేదికలో ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎక్కడ చూసిన మక్కజొన్న పంటల్లో విపరీతమైన గడ్డి పెరిగడంతో కలుపుతీతకు పెద్ద సంఖ్యలో కూలీలు అవసరం ఏర్పడుతుందని వాటి నివారణకు అషిటాక నూతన మందు ఎంతో పనిచేస్తుందని సూచించారు.గడ్డితో పాటు గడ్డిజాతి మొక్కల కొరకు జపాన్ బృందంతో కలసి ఈ మందులు రైతుల కోసం అందుబాటులో తేవడం జరిగిందని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న కలుపును తొలగించేందుకు ఈ మందు పంట వేసిన పదిహేను నుంచి ఇరువై రోజుల్లో లేక రెండు నుంచి నాలుగు ఆకుల ఉన్న సమయంలో పిచ్చికారి చేయడం వల్ల గడ్డి నియంత్రణకు విశేష కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు,రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కలిసిన వేములవాడ కళాకారులు బృందం

**వేములవాడ, ఆగస్టు,10, తెలంగాణ పత్రిక.**



వేములవాడ పట్టణం నుండి కళాకారులు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ మహాశక్తి దేవాలయం నందు ముందుగా ముగ్గురు అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది అనంతరం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండిసంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకముగా కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కండువతో సత్కరించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేయమైనది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి జాతీయ స్థాయి సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు ఉద్యమ కళాకారుల విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు ఎల్లయ్య రంగస్థల సీనియర్ కళాకారులు కరీంనగర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వంగ సుధాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మహిళా కళాకారిణి సత్రం సరిత గాయని కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షునికి ఘన సన్మానం

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 10:**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద్ భవన్ దగ్గర నూతనంగా ఎన్నుకోబడిన వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివ కుమార్, యువత అధ్యక్షుడు వేముల భరత్ లను, జాతీయ వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు వడ్డె ఈశ్వర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డే ఈశ్వర్ మాట్లాడుతూ కుల సంఘాన్ని ఎస్టీ జాబితాల్లో కలిపే విధంగా అందరు కృషి చేయాలని అలాగే కుల వృత్తిలో గాయపడిన వారికి, కుల వృత్తి చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి ఆదుకోవాలని, ఎలాంటి ఎగ్జామ్స్ లేకుండా గురుకులాల్లో వడ్డెర విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు రూపానీ లోకనాదం, పీట్ల గోపాల్, శివరాత్రి ఎల్లయ్య, వంటిపులి బాబు, గండికొట యాదయ్య, వల్లెపు గణేష్, దండుగుల శేఖర్, దండుగుల స్వామి, గొళ్ళెం యాదగిరి, వల్లేపు గిరీష్, చేవెళ్ల నాయకులు ధ్యారంగుల రామచంద్రం, జరిపేటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, మక్కల శంకర్, మక్కల మహేందర్,పల్లపు లక్ష్మణ్, బండారి షణ్ముక్, తన్నీరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి

**-జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి**



**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,10 (తెలంగాణ పత్రిక):**

నిరుపేద వధువు వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామం చెందిన నిరుపేద కుటుంబం ఊరెడి మధు,దుర్గమ్మ కుమార్తె ప్రవళిక వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని, ఎల్లవేళలా నిరుపేదలను ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్,సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్, జీతయ్య గారి కృష్ణ కిష్టయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**నేరేడుచర్ల: ఆగస్టు 10 తెలంగాణ పత్రిక**



నేరేడుచర్ల పట్టణంలోని 5వ వార్డు నర్సయ్య గూడెం లో ముత్యాలమ్మ బోనాల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు ఎత్తుకొని గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి చీరలు,గాజులు,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. వర్షాలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని వేడుకున్నారు. అనంతరం గ్రామం లోని పలువురు చెట్ల కిందకు వెళ్లి వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ లో చోరీ..!

**కొల్చారం : తెలంగాణ పత్రిక /రంగంపేట**



తిరుమల రైస్ మిల్లులో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి రూ. నాలుగు లక్షలు చోరీ చేశారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్, బాధితుడు ముప్పిడి కృష్ణ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తిరుమల రైస్ మిల్లు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి కార్యాలయ గది తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టారు. బీరువాలో ఉన్న రూ.4 లక్షల చోరీ చేశారు. ఉదయం మిల్లు యజమాని కృష్ణ రైస్ మిల్ తెరవడానికి వెళ్లగా గేటు తాళాలు, కార్యాలయ తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి ఉండడంతో కొల్చారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

## అంగరంగ వైభవంగా బి.ఎల్.ఆర్ కుమారుడు పెళ్లి రోజు వేడుకలు







**-నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**-సినిమా స్టైల్ లో బత్తుల సాయి ప్రసన్న పెళ్లిరోజు వేడుకలు.. పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 10:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి- మాధవి కుమారుడు సాయి ప్రసన్న వెడ్స్ వెన్నెల వివాహ వేడుకలు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా మంగళగిరి సీకే కన్వెన్షన్ లో వేద పండితులచే అంగరంగ వైభవంగా సినిమా స్టైల్ లో ఘనంగా జరిగాయి. వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య,కుంభం అనిల్ రెడ్డి. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, వేములపల్లి మండల మాజీ ఎంపీపీ సలహాదారుడు పుట్టల కృపయ్య, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, రావు ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల.పెద్ద వెంకన్న, దైద గిరి, చంటి, రావులపెంట కాంగ్రెస్ సతీష్ రెడ్డి,సునీల్ నాగరాజు. మిర్యాలగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెబ్బేరు మున్సిపల్ సిబ్బందికి ఎం.డి.ఆఫ్రోజ్ యువసేన ఆధ్వర్యంలో రైన్ కోర్టులను పంపిణీ

**-ప్రశంసించిన మున్సిపాలిటీ సిబ్బంది పుర ప్రముఖులు**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 10**



పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎండి అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.డి.ఆఫ్రోజ్ ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షులు రైన్ కోర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న పనులను ప్రశంసిస్తూ వారు చేస్తున్న పని కొందరికి తక్కువగా అనిపించవచ్చు కానీ పట్టణాన్ని అద్దంలా చూసుకునే బాధ్యతను వారి విదిగా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలను శుభ్రం చేసుకోవడంలో తల్లిదండ్రులు ఏ విధంగా కృషి చేస్తారో ఈ మునిసిపాలిటీ పట్టణాన్ని కూడా శుభ్రపరచడంలో తల్లిదండ్రుల పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు వారికి రైన్ కోర్టును అందజేస్తూ వారి యోగక్షేమాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఖాజా, ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల ఉప అధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్ గారు జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్,సలాం, అంజి, మధు, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఆయుబ్, బక్కన, రాజు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 10**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం,పోతారం గ్రామములో నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇల్లను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.. లబ్ధిదారులతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.. తమ ఏళ్ల కల ఇందిరమ్మ రాజ్యంలో నెరవేడుతుందని, సొంత ఇంటి కల నెరవేరడం పట్ల చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు పేర్కొన్నారు.. ఇప్పటికే బేస్మెంట్ దశ పూర్తి అవ్వడం పట్ల మొదటి దశ 1 లక్ష రూపాయలు తమ ఖాతాల్లో జమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు.. ఈ దసరా నాటికి నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశం చేస్తామని తెలిపారు. ఇల్లు మంజూరుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొడిమ్యాల పద్మశాలి సేవాసంఘంలో నూలుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కొడిమ్యాల, ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక):**





కొడిమ్యాల పట్టణ పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు అంకం రాజేశం ఆధ్వర్యంలో సోమవారం నూలుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, యజ్ఞోపవీత (జంధ్యం) ధారణ చేశారు. శ్రావణ మాస పౌర్ణమినాడే నూలుపౌర్ణమిగా జరుపుకోవడం పద్మశాలులలో పురాతన ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సంఘ భవనంలో మహర్షి మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి మంత్రోపదేశంతో సామూహికంగా యజ్ఞోపవీతధారణ చేయించబడింది. రక్షాబంధన సంస్కారాన్ని పాటిస్తూ కుల బాంధవులు పరస్పరంగా రక్షాసూత్రాలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు అంకం రాజేశం మాట్లాడుతూ, "నూలుపౌర్ణమి రోజున యజ్ఞోపవీత మార్పు ద్వారా వ్యక్తులు తమను తాము శుద్ధి చేసుకుంటారని విశ్వసించేవారు. ఈ వేడుక గురుశిష్య సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. గురువు ఉపదేశం ద్వారా శిష్యుడు ఆధ్యాత్మికంగా ఎదుగుతుంది" అని వివరించారు. వేడుకల అనంతరం సాయంత్రం మూడు గంటల నుండి చేనేత వస్త్రాలతో అలంకరించిన ఊరేగింపు ప్రారంభమైంది. సంఘ భవనం నుండి బయలుదేరిన చేనేత రథంపై ఒక సభ్యుడు మగ్గం నేస్తూ ఇంకో సభ్యుడు రాట్నం తో కండెలు చుట్టుతూ ఊరేగింపుతో బస్టాండ్, బైపాస్ రోడ్డు, అంగడి బజార్ చౌరస్తా మార్గంగా గ్రామపురవీధులలో ప్రదర్శింపబడింది. అనంతరం ఊరేగింపు తిరిగి సంఘ భవనానికి చేరుకుంది. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కైలాసం సత్యనారాయణ, కోశాధికారి గాజుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మంచాల భూమేష్, మిట్టపల్లి మల్లేశం చెన్న శ్రీనివాస్. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు, కుల బంధువులు పెద్దఎత్తున హాజరై వేడుకను విజయవంతం చేశారు.

## జయశంకర్ ఉద్యాన వనం ను సింగరేణి జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శన చేసిన ఎమ్మెల్యే జి.ఎస్. ఆర్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 10 (తెలంగాణ పత్రిక):**



భూపాలపల్లి నియోజక వర్గం భూపాలపల్లి మున్సిపాలిటి కేంద్రమునకు చెందిన జయశంకర్ ఉద్యాన వన పార్క్ ను భూపాలపల్లి సింగరేణి జీ ఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ పార్క్ అంతా తిరుగుతూ చెడిపోయినా జిమ్ కి సంబంధించిన ప్రతి పరికరం మరియు ఇంకా అవసరమైన జిమ్ పరికరాలు ,అలాగే పార్క్ లో ఉన్నటువంటి సైడ్ డ్రైన్ మీద పైకప్పు పూర్తి గా నిర్మాణం చేయాలని అలాగే ఇక్కడ ఉన్నటువంటి క్యాంటీన్ ను వెను వెంటనే ఉపయోగం లోకి తీసుకొని రావాలి మరియు పార్క్ లో లైటింగ్, ఫౌంటెన్ లైటింగ్ లు సి ఎస్ ఆర్ నిధుల నుంచి వెంటనే అన్ని సౌకర్యాల ను అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సింగరేణి జనరల్ మేనేజర్ పాల్గొన్నారు.

## బండారి కొమురయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 10 (తెలంగాణ పత్రిక):**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పల్లిలో కాంగ్రెస్ కార్యకర్తగా , నాకు అత్యంత ఆత్మీయుడుగా అహర్నిశలు కృషి చేసిన బండారి కొమురయ్య మరణం బాధాకరమని ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బండారి కొమురయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కొమురయ్యకు అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్లు, కేంద్రమంత్రికి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం

**-వివాహ శుభకార్యానికి హాజరుకావాలని కోరింతు**

**తెలంగాణ పత్రిక /షాద్‌నగర్:**





బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సోదరుడి కుమార్తె వివాహానికి పలువురు ముఖ్య అతిథులను స్వయంగా కలసి ఆహ్వానించాడు. కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డిని ప్రత్యేకంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేశాడు. ఈ నెల 13న జరగనున్న వివాహానికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులకు కూడా ఆహ్వానాలు అందజేశానని తెలిపారు. "మా కుటుంబంలో జరగనున్న ఈ శుభకార్యానికి విచ్చేయాలని కోరగా, అందరూ సానుకూలంగా స్పందించి తప్పకుండా హాజరవుతామని హామీ ఇచ్చారు" అని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధు ఆశీస్సులు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం, ఖమ్మం కార్పొరేషన్‌లో పలు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్సీ తాతా మధుసూదన్ శనివారం సాయంత్రం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఖమ్మం కార్పొరేషన్ మోతీ నగర్ వాస్తవ్యులు నల్లమల శ్రీనివాసరావు–పార్వతి ల కుమారుడు మేఘనాథ్ చౌదరి వివాహం మద్దినేని రమేష్ బాబు–మంగతాయి ల కుమార్తె సింధుతో శుక్రవారం రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నందు జరిగింది ఈ సందర్భంగా నామ శనివారం సాయంత్రం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఖమ్మం పట్టణం విజయనగర్ కాలనీ వాస్తవ్యులు పగడాల చంద్రయ్య యాదవ్–నాగమణి ల కుమారుడు పగడాల రవి వివాహం మహబూబాబాద్ జిల్లా, ఇనగుర్తి వాస్తవ్యులు నిమ్మల వెంకన్న యాదవ్–యాకలక్ష్మిల కుమార్తె నవ్యతో ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరగగా ఈ వివాహ వేడుకలో నామ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదిగొండ, వనం కృష్ణాపురం వాస్తవ్యులు బత్తుల బసవపున్నయ్య కుమార్తె సుప్రజ వివాహం శశితేజతో జూబ్లీపురలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పిల్ల పాపలతో ఆనందంగా జీవించాలని మాజీ ఎంపీ నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అర్జేసి కృష్ణ, కనకమేడల సత్యనారాయణ, పోట్ల ప్రసాద్, నంబూరి సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, కొండబాల వెంకన్న తదితర





నాయకులతో పాటు బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్ (కేపీ), షారుక్ పాల్గొన్నారు

# కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు, కృష్ణ మహాలక్ష్మి నగర్ అసోసియేషన్ సభ్యులు, జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, వీధి దీపాలు, సిసి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బాలాజీ



లేఔట్ లో నెలకొన్న డ్రైనేజీ, వీధి దీపాలు, సిసి రోడ్ల సమస్యతో పాటు బంధం కుంటను శుభ్రం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కృష్ణ మహాలక్ష్మి నగర్ లో చెత్త డంపింగ్, మంచినీటి సమస్యను పరిష్కరిస్తానన్నారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో నిర్వాసితులకు అందుబాటులో పార్క్ లేక ఫంక్షన్ హాల్ లేక బస్తీ దవఖాన ఏర్పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ముందుకెళ్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇన్ ఛార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆటో మెకానికల్ వర్క్స్' ప్రారంభోత్సవానికి హాజరైన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తల్లాడ, ఒక వ్యక్తి జీవితంలో విజయాన్ని సాధించాలంటే, కేవలం జ్ఞానం చాలదు ు పట్టుదల, కష్టపడే నైపుణ్యం, మరియు ప్రజల విశ్వాసం అనేవి అత్యంత కీలకమైన అంశాలు. ఈ మూడు లక్షణాలకూ ప్రతీకగా నిలుస్తున్నారు తల్లాడ మండలానికి చెందిన ఆళ్ల నరేష్ అశ్విని . ఆటోమొబైల్ రంగంలో రెండు దశాబ్దాలకుపైగా అనుభవంతో, నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, తాజాగా తల్లాడలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన 'శ్రీ వెంకటేశ్వర ఆటో వర్క్స్' అనే షోరూం ను ప్రారంభించారు.దఖమ్మం జిల్లా, గూడూరు గ్రామంలో జన్మించిన నరేష్ చిన్ననాటి నుంచి శ్రమపరుడు. చదువు పూర్తి చేసిన తరువాత సంపాదన కోసం చిన్న వయస్సులోనే ఆటోమొబైల్ రంగంలోకి అడుగుపెట్టారు. ఏ పని అయినా ఆసక్తితో, శ్రద్ధతో నేర్చుకునే నైపుణ్యం ఆయన ప్రత్యేకత. మెకానికల్ రంగంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు సరైన పరిష్కారం కనుగొనడం, కొత్త పద్ధతులను అభ్యాసించుకోవడం ద్వారా, అతి తక్కువ సమయంలోనే ఒక నిపుణుడిగా గుర్తింపు పొందారు.25 సంవత్సరాల అనుభవం నిపుణుడిగా ప్రజల విశ్వాసం ఆళ్ల నరేష్ గత 25 సంవత్సరాలుగా ఆటోమొబైల్ రంగంలో విశేషంగా సేవలు అందిస్తున్నారు. తల్లాడ మండల పరిధిలో, ఆటో రిపేర్ అనగానే మొదట గుర్తుపెట్టుకునేలా ఆయన సేవలు ప్రజల మనసులో చెరగని ముద్ర వేసాయి. వాహనాల్లో చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య దాకా, ఆయన చేతులమీదే ప్రజలకు విశ్వాసం. ముఖ్యంగా, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకుండా, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, కస్టమర్ సంతృప్తిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నారు. ఈ మూడు మూల సూత్రాల పైనే ఆయన వ్యాపార ప్రస్థానం నిర్మించబడింది. ప్రజలు చెప్పే మాట – వాహనానికి రిపేర్ అవసరమైతే, మొదట గుర్తొచ్చేది నరేష్ గారే!" తల్లాడలో కొత్త



షోరూం – శ్రీ వెంకటేశ్వర ఆటో వర్క్స్ ప్రజల నుంచి లభించిన ఆదరణతో, తల్లాడలో వెంటనే గుర్తు పట్టే స్థాయిలో పేరుగాంచిన ఆటో సర్వీస్ సెంటర్ గా మారిన వెంకటేశ్వర ఆటో వర్క్స్, ఇప్పుడు మరింత ఆధునిక సౌకర్యాలతో, విశాల ప్రాంగణంతో, ప్రత్యేకమైన స్టాఫ్‌తో నూతన షోరూం ను ప్రారంభించింది. ఈ షోరూం ప్రారంభోత్సవం ఆగస్టు 9న ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొని, ఆళ్ల నరేష్ అశ్విని దంపతులను ఆశీర్వదించారు. తల్లాడ, పరిసర మండలాల్లో ఆటో రంగంలో నూతన అభివృద్ధికి ఇది మంచి సంకేతమని అభిప్రాయపడ్డారు. ఈ షోరూంలో ప్రత్యేకంగా వాటర్ సర్వీసింగ్ సదుపాయం, టెక్నాలజీ ఆధారిత రిపేరింగ్, మరియు హైడ్రాలిక్ సేవలు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుడు కోరుకున్న విధంగా, అనుకున్న టైంలో వాహనాన్ని సిద్ధంగా అందించడం నరేష్ ముఖ్య లక్ష్యం. ప్రతి ఒక్క కస్టమర్‌ను కుటుంబ సభ్యుడిగా భావించి, వారి అవసరాల్ని సానుకూలంగా, ఓర్పుతో వినిపించుకునే నరేష్ వృత్తి నైతికత, ఆయనకు మరింత గుర్తింపు తెచ్చింది. పారిశ్రామికంగా ఆదర్శంగా యువతకు స్ఫూర్తిగా ఆళ్ల నరేష్



అశ్విని కేవలం వ్యాపారదారుడిగానే కాక, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు, శిక్షణలు కల్పిస్తూ, వారికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆయన సంస్థ ద్వారా యువత ఆత్మనిర్భరత సాధించగలుగుతున్నది. భవిష్యత్ లక్ష్యం – ప్రాంతీయ ఆటో సర్వీసింగ్ కు నూతన దిశ భవిష్యత్‌లో మరిన్ని బ్రాంచ్‌లు, మరింత విస్తృత సేవలు ప్రారంభించి, తల్లాడను ఆటోమొబైల్ సేవల కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆళ్ల నరేష్ ఆశయం. ప్రజల విశ్వాసం, కుటుంబం మద్దతు, మరియు శ్రమ ఈ మూడింటిపై ఆధారపడి ఆయన ఈ దిశగా దూసుకుపోతున్నారు. ఆళ్ల నరేష్ అశ్వినిగారికి, వారి కుటుంబానికి, మరియు శ్రీ వెంకటేశ్వర ఆటో వర్క్స్ సంస్థకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ, ఈ కొత్త ప్రారంభం మరెన్నో విజయాలకు వేదిక కావాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎలుగోటి జాన్ రెడ్డి ఎలగోటి రాజశేఖర్ రెడ్డి సైదిరెడ్డి, సురేందర్ రెడ్డి అనుముల మహేష్ రెడ్డి శీలం పుల్లారెడ్డి శీలం వెంకటరెడ్డి మరి కొంతమంది పాల్గొన్నారు.

# శ్రీ శిరిడిలో సాయి దర్శనం

రాష్ట్ర ప్రజలు, సిపిఐ నాయకులు–కార్యకర్తల సుఖశాంతుల కోసం–

–అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రత్యేక ప్రార్ధనలు

షాద్ నగర్. ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)

శిరిడిలో భక్తుల కోరికలు తీర్చే సాయినాధుని సన్నిధిలో, భవన నిర్మాణ కార్మికుల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, శంషాబాద్ మండల సిపిఐ సహాయ కార్యదర్శి అన్నెపు ప్రభు ముదిరాజ్ తన మిత్రబృందంతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడిలో సాయిబాబా మూలవిరాట స్వరూపాన్ని దర్శించుకొని, పుష్పార్చన, మంగళహారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, "శ్రీ సాయిబాబా కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా




సుఖశాంతులతో, చల్లగా, ఆనందంగా ఉండాలి. ముఖ్యంగా నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, కష్టపడి పనిచేసే భవన నిర్మాణ కార్మికులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే సిపిఐ పార్టీ అధినాయకులు, నాయకులు, కార్యకర్తలు కూడా సుఖశాంతులతో ఉండాలని, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీకి ప్రజలు మరింత ఆదరణ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నాను. సమాజంలో ఐక్యత, ప్రేమ, సేవాభావం పెరగాలి" అని తెలిపారు.ప్రభు మిత్రబృందంలోని సభ్యులు కూడా సాయి సేవలో భాగమై, దేశ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాదం స్వీకరించి, ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి సాయి భజనల్లో పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వేములవాడ మరియు కాశి

ఆగస్టు 10 తెలంగాణ దినపత్రిక వేములవాడ

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వేములవాడ మరియు కాశి అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్ సత్ర సంఘం కొరకు అహర్నిషలు పాటుపడే వ్యక్తి కృషి రత్న అవార్డు గ్రహీత బుస్సా శ్రీనివాస్ వేములవాడ సత్రం యొక్క బ్రాంచ్ కాశీలో నిర్మాణం



జరుగుతుంది.. దానిలో భాగంగా సత్రం ప్రారంభించి సంవత్సర అయినందున కాశీ సత్రంలో హోమాలు పాల్గొని సత్యనారాయణ వ్రతం మహాలింగార్చన మొదలుకొని కార్యక్రమాలు ముగించుకొని, ఈ యొక్క కాశి యాత్ర 25వసారి విజయవంతంగా ముగించుకొని వస్తున్న సందర్భంగా సత్రం యొక్క అకౌంటెంట్ కృష్ణ ప్రసాద్ సూపర్వైజర్ రేగురి లక్ష్మణ్ సాదర స్వాగతం పలుకుతున్నారు.

# భూపాలపల్లి టౌన్‌లో చోటుచేసుకున్న దొంగతనాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 10, (తెలంగాణ పత్రిక):

భూపాలపల్లి పట్టణం కేంద్రంలోనీ లక్ష్మీ నగర్ కాలనీలలో శనివారం రాత్రి దొంగ తనాలు జరిగిన వారి ఇళ్ళలోకి వెళ్ళి వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ లక్ష్మీ నగర్ లో శనివారం రాత్రి 9 మంది ఇళ్లలో దొంగతనాలు జరగడం చాలా బాధాకరం అన్నారు.ఈ సంఘటనలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజల భద్రత కోసం పోలీసులు మరింత కట్టుదిట్టమైన పహారా, సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి పూట పెట్రోలింగ్ చేయడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన కోరారు.

అంతేకాక, దొంగతనాల వెనుక ఉన్న నేరగాళ్లను త్వరితగతిన పట్టుకుని, కఠిన శిక్షలు విధించాలనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనీ సూచించారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బౌరంపేట శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

–పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అమ్మవారు నియోజకవర్గ ప్రజలను చల్లగా దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కోర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు బీమాకు సంబంధించి 2025-26 బీమా సంవత్సరం ఆగస్టు 15 నుంచి ప్రారంభం

–జూన్ 5 వరకు పట్టాపాసు పుస్తకం వచ్చిన రైతులు,బీమా చేసుకొని రైతులు

సారంగాపూర్/బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 10

రాష్ట్రంలో రైతు బీమాకు సంబంధించి 2025-26 బీమా సంవత్సరం ఈనెల 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 14 వరకు గత ఏడాది బీమా గడువు ముగియనుంది. మండలంలోని కొత్త పట్టాదారు రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవా జూన్ 5 వరకు పట్టాపాసు పుస్తకం వచ్చిన రైతులు , అంతకు ముందు బీమా చేసుకోని రైతులు



చేసుకోవాలని తెలిపారు. ఆధార్కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ , నామినీ ఆధార్ వెంట తీసుకొని సంబంధిత ఏ.ఈ.ఓలను సంప్రదించాలని పేర్కొన్నారు.ద

# నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుక కు హాజరైన కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా మోతి నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ బిజినెస్ లీడర్, రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎల్ఐసి ఎండీఆర్టీ ఏజెంట్ మరియు కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. స్థానిక ప్రజలు, స్నేహితులు, వ్యాపార ప్రముఖులు ఈ సందర్భంగా ఒకటయ్యారు. ఈ సందర్భంగా కరాటే ప్రపంచంలో పేరుగాంచిన కరాటే వేణు స్వయంగా



నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వగృహానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కరాటే వేణు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ని శాలువా తో సత్కరించి, కేక్ కట్ చేసి పండుగను మరింత ఉత్సవాత్మకంగా చేశారు. పుట్టినరోజు వేడుకలో బీరెల్లి జానకి రెడ్డి, మేడ ద నరేష్ రెడ్డి బద్దం నవీన్ రెడ్డి, నలబోలు అశోక్ రెడ్డి, బొక్క శ్రీనివాస్ రెడ్డి సోలిపురం దుర్గారెడ్డి శీలం పుల్లారెడ్డి శీలం వెంకటరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఒక స్నేహపూర్వక, కుటుంబాత్మక వాతావరణంలో సాగింది.

## సారంగాపూర్ మండలంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 10



సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామంలో ఏ.ఎం.సీ డైరెక్టర్ రామడుగు రవి నూతన గృహప్రవేశ శుభకార్యంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంద్ర రాంచంద్రారెడ్డి , మాజీ ఎంపీటీసీ సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు...

## హాయత్ ఎలైట్ నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా

-మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలోని అలిమోద్దీన్ మరియు బెనజీర్ ఖానం వారి నూతన హాయత్ ఎలైట్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది అనంతరం మాజీ మంత్రి డా చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజికవర్గంలో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మరియు వారి ఆకాంక్షను అభినందిస్తూ డాక్టర్లను మరియు యాజమాన్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియాజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ శ్రీనివాస్ రెడ్డి మాక్సూద్ అహ్మద్ సీనియర్ అడ్వొకేటే మహమ్మద్ షఫియోద్దీన్ కాంగ్రెస్ నాయకులు జె.జె.కన్స్ట్రక్షన్ జావీద్ ఖాజా షౌకత్ శంషీర్ షాకిర్ అలీ ముర్జల్ మాజిద్ ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి మరియు మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలోద్దిన్ జన్మదిన వేడుకలు



జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలని సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి నివాసంలో ఆదివారం ఘనంగా యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి మరియు మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలోద్దిన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం ఉజ్వల్‌రెడ్డి పాల్గొని వారికి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాజీ కౌన్సిలర్లు తాహేరా బేగం అక్తర్ గోరి టీపీసీసీ మీడియా%c% కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ అశ్విన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ నతానియల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ జుబేర్ అక్బర్ ఇమామ్ పటేల్ రాజు నాయక్ గోవర్ధన్ రెడ్డి జహీర్ అరబ్బీ నర్సింహా యాదవ్ ఎస్టీ సెల్ కోహీర్ మండల అధ్యక్షుడు వినోద్ రాథోడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

(తెలంగాణ పత్రిక )ఆగస్టు 10



కూసుమంచి మండలం కేంద్రంలో ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి దీనికిగాను గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా మహిళలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పెద్దఎత్తున బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ట్రాక్టర్లు ప్రభలు పెద్దగా కట్టుకొని ఊరేగింపుగా కొనసాగారు. ఏ హేలమ్మ ముత్యాలమ్మ ముందుకు నీకు బోనాలు అమ్మ అనుకుంటూ ముందుకు సాగారు, అనంతరం భక్తులు తమ ఇలవేల్పులకు నైవేద్యంగా బోనాలు మట్టికుండలలో తయారుచేసి వాటిని నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లి ముత్యాలమ్మకు నివేదనగా అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూలి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

సంగారెడ్డి ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ . మాణిక్యం...



సంగారెడ్డి జిల్లాలో ఈనెల 11న జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా, ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు గల పిల్లలకు ఆల్బెండా జోల్ మాత్రలు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల ఆదివారం తెలిపారు. జిల్లాలోని వివిధ ఆరోగ్య కేంద్రాలలో పంపిణీకి సిద్ధమైనటువంటి నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పలు మండలాల్లో పంచవలసిన నూలి మాత్రలను సిద్ధం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. దీనికి సంబంధించిన టార్గెట్ కూడా మాకు ఇచ్చారని 4,06,494 మంది పిల్లలకు ఆల్బెండజయల్ మాత్రలు పంపిణీ చేయవలసిందిగా డాక్టర్ నాగ నిర్మల ఆదివారం తెలిపారు. టార్గెట్ ను ఉద్దేశించి ఇచ్చినరు కాబట్టి అందరూ నూలు పురుగుల దినోత్సవం ఘనంగా పంచాలని ఆమె తెలియజేశారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై పోరాటాలకు సిద్ధం కండి

-ఏ. వెంకన్న(ఎస్ సి సి డబ్ల్యు యు - ఐ ఎఫ్ టి యు) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ం07జూలై ( తెలంగాణ పత్రిక)



సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ సమావేశం తేదీ: 10/ 8/ 2025 రోజున సాయంత్రం ఎం.డి. రాశుద్దిన్ అధ్యక్షతన కొత్తగూడెంలో ని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా లిఏ వెంకన్న సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.సింగరేణిలో సుమారు 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత 10 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. పైగా నిండు అసెంబ్లీలో సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు లేరని ప్రకటన చేయడం జరిగింది. ప్రభుత్వం ఎలాంటి వేతనాలు పెంచలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పైన హక్కులు, సౌకర్యాలు కల్పించలేదని అనివార్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది .ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఈ కార్మిక వర్గాన్ని మోసం చేస్తుంది. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అనేక సంవత్సరాలు నుండి వేతనాలు పెంచడం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని 2012లో జేబిసిసిఐ లో జరిగిన ఒప్పందం ప్రకారం సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఏచ్.పి.సి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వేతనాల పెంపుతులకై భవిష్యత్తులో సంఘం చేపట్టే ఆందోళనలో కార్మిక వర్గం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లాభాల వాటా ను కూడా కాంట్రాక్టు కార్మికులకు పెద్ద మొత్తంలో కేటాయించాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా క్వార్టర్ సౌకర్యం కల్పించాలని అన్నారు. డ్యూటీ మీద దెబ్బలు తగిలిన కాంట్రాక్ట్ కార్మికులకు మాస్టర్లు కట్టివాలని అన్నారు. ఈటిమెల్ల కోసం భవిష్యత్తులో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఎస్ సి సి డబ్ల్యు యు - ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గోని నాగేశ్వరరావు. రాజేశం,బి. అశోక్, ఎం. మల్లికార్జునరావు, రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్. పాల్గొన్నారు.

## సంగారెడ్డి పరిధిలో నేడు కూడా రాఖీ పౌర్ణమి సంబరాలు



సంగారెడ్డి ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం.

సంగారెడ్డి జిల్లాలో రాఖీ పౌర్ణమి రోజున భారీ వర్షాలు పడడం మూలంగా పలు గ్రామాల రాఖీ పౌర్ణమి కట్టుకోవాల్సిన అన్న చెల్లెలు భారీ వర్షంతో చాలా మందిని ఆపేసింది కాబట్టి. నేడు అనగా ఆదివారం కూడా మధ్యాహ్నం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అంటే శనివారము రక్షబంధన్ ఉన్నది కాబట్టి భారీ వర్షాల మూలంగా వివిధ ప్రాంతాలకు పోయే వారు పోకుండా నిలిచిపోవడంతో ఈరోజు వర్షం లేని ఎడల కాలనీలలో ఇటు చూసినా మనసులో కనిపిస్తున్నారు కాబట్టి, రాఖీ పౌర్ణమి నేడు కూడా ప్రజలు జరుపుకుంటున్నారని ఒక చెల్లెలు అనుబంధానికి ప్రతిక అని సంగారెడ్డి పొదిరిలో ఉన్నటువంటి గ్రామాలన్నీ రాఖీ పండుగ జరుపుకున్నాయి.



**రాఖీ అంటే రక్ష... భరోసా**

అనుబంధాలలో గిల్లులలో ఆత్మీయతను ఉలకబోస్తూ సోదరిత్వానికి ప్రతీక జీవనమజీలలో సురక్ష ఒక రక్ష అమ్మ లో సగం నాన్నలో సగం అన్నగా అనురాగాన్ని పంచి మేనమామగా పుట్టు వెంట్రుకలు, ఉల్లెలు అక్కచెల్లెళ్ల గమనంలో నిరంతరం సాగుతుంది. చేతికి కట్టే రక్ష నాడీ స్పందన ప్రతిక్షణం అనురాగాలు పలికి తీయని బంధం రక్షాబంధనం. అనే రీతిలో సంగారెడ్డి ప్రజలు ఆదివారం కూడా రక్షాబంధనం జోరుగా కనిపించిందని పలు కుటుంబాలకు కడగా నిన్న వర్షం పడింది రాలేకపోయాము ఈరోజు కడుతున్నామని తెలపడం జరిగినది.



**రక్త సంబంధాలను దూరం చేసుకోకూడదు**

రక్త సంబంధాలను దూరం చేసుకోకండి, రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండి అన్నాచెల్లెళ్ల బంధం, అన్న, తమ్ముళ్ల అనుబంధం, ఈ సృష్టిలో పవిత్రమైనది, ప్రపంచంలో దీనిని పోల్చలేనిది కాలం మారుతున్న కార్డు మానవ విలువలు మంట కలుపుతున్నాయి. డబ్బు కోసం ఆస్తుల కోసం తో ముట్టాని అక్కచెల్లెళ్లను దూరం చేసు కుంటున్నారు. క్షణిక ఆవేశంలో అన్నా కొట్టిందని, తమ్ముడు తిట్టిందని, దూరంగా బ్రతుకుతున్నారు ఈ రాఖీల, పున్నం ఉన్నన్నాళ్ళు చెల్లెమ్మల మనసు మార్చుకొని అన్న చేతికి రాఖి కట్టేందుకు తమ్ముడు మీద ప్రేమ చూపేందుకు వస్తాయని ఆశిద్దాం.

## నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

-ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 10



కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీసీ లను నమ్మించి మోసం చేశారు.42 శాతం రిజర్వేషన్ రాష్ట్ర పరిధిలో లేదు, కేంద్ర పరిధిలోని అంశం,9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే అమలు,బిసి ల ఓట్లు కొల్లగొట్టడం కోసం శాసనసభ తీర్మానం,మంత్రి వర్గ సమావేశము ఆర్డినేన్స్,గవర్నర్ దగ్గరకు పంపడం కేంద్రం కు పంపడం ఆమోదం లభించని పరిస్థితి అందరికి తెలుసు.సీఎం, మంత్రులు అందరు ఢిల్లీ లో ధర్నా చేస్తూ మేము ప్రయత్నం చేసినం. రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బి సి రిజర్వేషన్ సాధిస్తాం అని చెప్పడం విడ్డూరంగా ఉంది. బిసి ల కోసం బిఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది.బి సి రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 14 నాడు కరీంనగర్ లో నిర్వహిస్తున్న సమావేశమునకు కేటీఆర్ రానున్నారని జగిత్యాల జిల్లా నుండి వేలాదిగా తరలి వెళ్ళనున్నామని తెలిపారు.వర్షాలు లేవు,రిజర్వాయర్ల లో నీళ్లు అడగంటిన పరిస్థితి ఎస్ఆర్ఎస్పి లో 55 టీఎంసీ ల నీళ్లు మాత్రమే ఉన్నాయి.9,65,000 ఎకరాల ఆయకట్టుకు 6 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉందని ఎస్ఆర్ఎస్పి ఫేజ్ 1 కింద లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు నార్లు వేసిన వారికి నీళ్లు అందిస్తారని రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించమని, రైతు బంధు, రుణమాఫీ చేశామని పేర్కొన్నారు.600మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని,మిడ్ మానేరు,యల్ యం డి,మల్లన్న సాగర్,ఎస్ఆర్ఎస్పి రిజర్వాయర్ లో నీళ్లు లేవని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో అందరికి న్యాయం చేయాలనీ పేర్కొన్నారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు అబద్దపు హామీలతో గద్దెనెక్కి బిసి రిజర్వేషన్ 42 శాతం సాధిస్తామని ఢిల్లీలో ధర్నా చేపట్టి ఇందిరా గాంధీ కుటుంబాన్ని పొగడటం మోడీని తిడుతూ మిమ్మల్ని ఒక మాట తిడుతా ఏమి అనుకోవద్దు అన్నట్టు ఉంది ఈ సీఎం వ్యవహారం.ఏదో ఒక వ్యవహారంతో పబ్బం గడపడం బీసీ లను మోసం చేస్తూ కేసీఆర్ ని తిట్టడం బంద్ చెయ్. తిట్టడం వల్ల జీరో అయిపోతున్నావ్ బిఆర్ఎస్ బిసి రిజర్వేషన్ సభ ఈ నెల 14 నాడు కరీంనగర్ లో జరగనుందని తెలిపారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ సీట్ల కోసం,ఓట్ల కోసం దేవుళ్ళ మీద ఒట్టు పెడుతూ అమలు కానీ హామీలు ఇచ్చినారని కేసీఆర్ గారి హయాంలో బీర్పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు ను కొప్పుల ఈశ్వర్,అప్పటి ఎంపీ కవిత,అప్పటి మంత్రి హరీశ్ రావు సహకారంతో ఆధునికరించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న దీన్ని పట్టించుకోలేదని గోదావరి పరివాహక ప్రాంతమైన రైతులకు నీళ్లు లేని పరిస్థితి నార్లు ముదిరిపోతున్నాయని ఇందిరమ్మ ఇండ్లు,ప్రొసీడింగ్ కాపీలు,కొలతలు ప్రకారం నిబంధనలు రాజీవ్ యువ వికాసం బడ్జెట్ లో డబ్బులు లేవని స్థానిక సంస్థల ఎన్నికల కోసమే. బీసీలపై కపట ప్రేమ అని, కామారెడ్డి డిక్లరేషన్ .బీసీలంటే చిన్న చూపని ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణ రావు,దావ సురేష్, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి,అల్లాల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

-ఖమ్మంలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

కూసుమంచి, ఆగస్టు 10 ( తెలంగాణ పత్రిక న్యూస్ )



కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు హలావత్ బాసు నాయక్ సంఘ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడు గున్యా నాయక్, జిల్లా సీనియర్ నాయకులు భూక్యా కృష్ణ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే గిరిజన తండాలు, గుడాలు అభివృద్ధి చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలో గిరిజన తండాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ప్రతి పేద గిరిజన కుటుంబానికి పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిరిజనులకు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను కాలరాయడానికి కుట్ర చేస్తోందని, గిరిజనులు అందరూ ఐక్యంగా తమ హక్కులను కాపాడుకునేందుకు, సాధించుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఖమ్మం జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం డివిజన్ కమిటీ సభ్యులు గుగులోతు నాగేశ్వరరావు, అజ్మీర్ సైదులు, మోతిలాల్, బానోతు నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కీ"శే" పుసులూరి యాదగిరి కుటుంబానికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత



(తెలంగాణ పత్రిక )ఆగస్టు 10

లిఇటీవలే కీ"శే" పుసులూరి యాదగిరి గారు బ్రెయిన్ స్ట్రోక్ తో ఇటీవల మృతి చెందగా... ఈరోజు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి పరామర్శించి అలాగే పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా 10,000/- రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ రావు మాజీ ఎంపీటీసీ ఉపేందర్ భారీ వీరభద్రం చెన్ను వెంకటరమణ జనార్ధన్ లింగారెడ్డి మధు రామకృష్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ప్రజల క్షేమం కొరకేపనిచేస్తూఉంటుంది

మందమర్రి టౌన్ ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక):



మందమర్రి పట్టణంలోని ఏడు కాలువల వాగు దగ్గర నూతనంగా నిర్మించబడ్డ ఓవర్ బ్రిడ్జి పైన గత కొద్ది కాలంగా వరుసగా వర్షాలు పడుతున్న కారణంగా ఏర్పడిన గుంతలను ఈరోజు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అందరం కలిసి పూడ్చి వేయడం జరిగింది.కార్యక్రమ అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మరియు ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్, మాట్లాడుతూ.ఇక్కడ ఏర్పడి ప్రమాదకరంగా మారిన గుంతలను,మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరము,కలిసి ఈరోజు తాత్కాలికంగా పూడ్చివేయడం జరిగిందని ఈ బ్రిడ్జి పైన రాత్రి సమయంలో సింగరేణి కార్మికులు మోటార్ సైకిల్ ల పైన తమ డ్యూటీ నిమిత్తం పూర్తి చేసుకుని వెళ్లి రావడం జరుగుతుందని ఒక్కొక్క సమయంలో ఆ గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని కావున,దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మరమ్మత్తులు జరిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ యొక్క కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండి జావిద్ పాషా, అబిద్, చరణ్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాల పురోగతిపై రివ్యూ మీటింగ్

మందమర్రి టౌన్ ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక)

మందమర్రి బి1 ఆఫీస్ లో చెన్నూరు నియోజక వర్గ అధికారులతో కలసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాల పురోగతి పై రివ్యూ మీటింగ్ నిర్వహించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీ రాజ్,మున్సిపల్,రెవిన్యూ అధికారులతో రివ్యూ మీటింగ్.తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదు. విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వెంటనే 10 వేల టీచర్స్ పోస్టులు భర్తీచేశాం. నియోజకవర్గంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో తీసుకువచ్చాం ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని ఈ ఆకాడామిక్ ఇయర్లో 70 శాతం అడ్మిషన్లు పెరిగింది.సింగరేణి సంస్థలో కొత్త గనులు కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ టెండర్ లో పాల్గొనే లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు చేపడుతున్నాం. బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎలక్షన్ కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎలక్షన్ కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది. తెలంగాణ ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నాం.చెన్నూరులో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం.చెన్నూరు నియోజక వర్గ ప్రజలకు తాగి నీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి. చెన్నూరు నియోజక వర్గంలో ఇసుక మాఫియా,భూదందాలకు చెక్ పెట్టినం.లక్ష కోట్ల తో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్ లకే పరిమితమైంది. కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణలోని నీరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవి.



కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టింది. దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో కొనసాగించాలని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుంది.ఈవీఎం మిషన్లు ఎన్నికల సమయంలో హ్యాక్ అవుతున్నాయి.ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతి నీ ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయి.

# వైభవంగా 31వ కొండగట్టు గిరి ప్రదక్షిణ







-స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తి

- అర్చకుడు సురేష్ ఆత్మారాం మహారాజ్

కొడిమ్యాల ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామ పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద 31వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సంవత్సరం శ్రావణ మాసం, శనివారం, రాఖీ పౌర్ణమి రోజు శ్రవణ నక్షత్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడగా,చిలుకూరు బాలాజీ శివాలయం అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.ప్రదక్షిణ మార్గమధ్యంలో సీతమ్మ భాయి వద్ద రాఖీ పండుగను పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, అన్నాచెల్లెళ్ల అనుబంధంతో రాఖీలు కట్టి నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్షగా ఉందాం అని రాఖీ కట్టి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులు పారాయణం, భజనలు, కీర్తనలు చేస్తూ స్వామివారి స్మరణతో గిరిప్రదక్షిణను కొనసాగించారు.ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ,"గిరి ప్రదక్షిణ స్వామివారి ప్రసాదం కోసం కాదు, ధర్మ పరిరక్షణ కోసం, దేవాలయాల సంరక్షణ కోసం, దేశం కోసం చేస్తున్న ఆధ్యాత్మిక ప్రయత్నం"అని స్పష్టం చేశారు. అంతరం శ్రవణా నక్షత్రం శ్రావణమాసం శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కోడిమ్యాలలోని నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ నూతనంగా ఈరోజు చేపట్టారు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానికుల తోడ్పాటుతో గిరిప్రదక్షిణ మరింత వైభవంగా సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఆదివాసి గ్రామాల్లో కార్యదర్శి చొరవ తీసుకోవాలి

వాంకిడి. ఆగష్టు 10 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్ద పుల్లార,చిన్న పుల్లార గ్రామాల్లో మొత్తం 60 అధివాసి కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుజి తున్నాయని, కార్యదర్శి సమయపాలన పాటించకుండా ప్రజలకు అందుబాటులో ఉండారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పెద్ద పుల్లార ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో చెత్త చెదారము రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని మరియు పెంట కుప్పలు నిల్వ ఉండటంతో వాసనతో విద్యార్థులు మరియు రోడ్డు నుంచి ప్రయాణించే వాళ్లు కూడా ఇబ్బందికి గురైతున్నారని, వర్షాకాలంలో గ్రామంలో సకాలంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టక పోవడంతో గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు



తలెత్తుజి తున్నాయని, గ్రామంలో మురికి కాలువ లు లేక వర్షం పడినప్పుడు వర్షపు నీళ్ళు ఇండ్లలో చేరుతు న్నాయని, గ్రామ ప్రజలు వాపోతున్నారు. చేతి పంపు దగ్గర మరియు గ్రామ సంధుల్లో మురికి నీళ్ళు నిల్వ ఉండటంతో, విపరీతంగా దోమలు పెరిగి దోమల కాటు వలన మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రభలు తున్నాయని , గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరియు గ్రామంలో మట్టి రోడ్డు ఉండటంతో వర్షం కురిస్తే రోడ్డు మొత్తం బురద మయంగా మారి ఎక్కడికి కదలలేని పరిస్థితుల్లో ఉంటామని , మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, ప్రజా ప్రతినిధులకు ఓట్లు కావాలి కానీ గ్రామ సమస్యలు పట్టించుకోరని గ్రామస్తులు రాజకీయ నాయకుల పై మండి పడుతున్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ కార్యదర్శి



గ్రామ పారిశుద్ధ్యం పై చొరవ తీసుకోని సమస్యలను పరిష్కరించాలని మరియు గ్రామానికి రోడ్డు మరియు మురికి కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజా ప్రతినిధులను మరియు సంబంధిత అధికారులను గ్రామ పంచాయతీ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# నార్సింగి బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా సయ్యద్ ముస్తఫా

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 10 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మాజీ మంత్రిసబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులను ఎన్నుకోన్నారు. సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా నియమిత పత్రాలను అందజేశారు. నర్సింగి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీలలో మైనార్టీ సోదరులకు పత్రాలు అందజశారు.. మైనార్టీ అధ్యక్షులుగా సయ్యద్ ముస్తఫా.... మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గులాబ్ అసత్ సత్తార్ ఖాన్ ను ఎన్నుకున్నారు. సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ



అధికారంలోకి వస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన సీనియర్ నాయకులు... మాజీ కమిటీ మెంబర్ నిజాముద్దీన్..... మాజీ సర్పంచ్ ముత్యాలు. కో ఆప్షన్ మెంబర్ మహమూద్ మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్ .యాదగిరి. నరసింహ. గణేష్ ముదిరాజ్. గణేష్ రెడ్డి. మైపాల్. సర్వర్ ఇమ్రాన్ భాష. రియాజ్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు .నార్సింగ్ మున్సిపాలిటీలో కొంతమంది బి ఆర్ఎస్ నాయకుల పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నర్సింగ్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ నాయకులు నెమ్మదిగా పార్టీ బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాబోయే రోజులలో స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పవరేంతో చూపిస్తామని నర్సింగ్ మున్సిపల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# రైతుభీమా దరఖాస్తుకు చివరి తేదీ ఈనెల 13

-కొత్త పట్టాదార్లు భీమా చేసుకోవాలి

-భీమా చేసుకొని- ధీమాగా ఉండండి

-మండల వ్యవసాయ అధికారి, పి. హరి ప్రసాద్ బాబు

పరకాల నియోజకవర్గం ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి రైతు భీమా కొనసాగిస్తూ రాష్ట్ర రైతాంగం నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఒకప్రకటనలో తెలియజేసారు. దరఖాస్తుకు అర్హతలు: 1. 2025 జూన్ 5 నాటికి పట్టాదార్ పాసుబుక్ వచ్చిన కొత్త పట్టాదార్లు ఇంత వరకు రైతు బీమా చేసుకొని రైతులు. 2. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు. 3. ఆధార్ కార్డు లో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు అయి ఉండాలన్నారు.2024 పాలసీ సంవత్సరం తరువాత కొత్తగా పట్టాలు పొందిన పట్టాదారులు ధర్మారం గ్రామంలో 43 మంది, వంచంగిరి గ్రామంలో 51 మంది, శాయంపేట హవేలీ గ్రామంలో 28 మంది, ఎల్కుర్తి గ్రామంలో 22 మంది, మనుగొండ గ్రామంలో 56 మంది, మచ్చాపూర్ గ్రామంలో 117 మంది, ఊకల్ గ్రామంలో 47 మంది, గీసుగొండ గ్రామంలో 171 మంది, బొడ్డుచింతలపల్లె గ్రామంలో 8 మంది, మోగిలిచెర్ల గ్రామంలో 22 మంది, పోతరాజుపల్లె గ్రామంలో 10 మంది, గోర్రెకుంట గ్రామంలో 33 మంది, ఆనంతారం గ్రామంలో 16 మంది, విశ్వనాథపూర్ గ్రామంలో 43 మంది, కొమ్మల గ్రామంలో 12 మంది మొత్తం గీసుగొండ మండలంలో కొత్త పట్టాదారులు 679 మంది ఉన్నారని వీరితోపాటు ఇంతవరకు భీమాకోసం దరఖాస్తు చేసుకొని 5ఎకరాలలోపు పాత పట్టాదారులు 402 మంది, 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి వున్న పాత పట్టాదారులు 17 మంది వున్నారని తెలిపారు.ఈ రైతులంతా తమకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ నామినీ ఆధార్ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను పూర్తిచేసిన రైతుభీమా దరఖాస్తుకు జతచేసి 2025 ఆగస్టు 13లోపు వారి క్లస్టర్ ఏఈఓ ను కలిసి స్వయంగా అందజేసి 5 లక్షల రూపాయల రైతు భీమా ప్రయోజనం పొందాలని విజ్ఞప్తి చేసారు.ఇట్టి విషయం లో ఏవిధమైన సందేహాలున్న గీసుగొండ క్లస్టర్ ఏఈఓ(కే.రజిని)-8106056126, మొగిలిచెర్ల క్లస్టర్ ఏఈఓ(ఎ. సంపత్)-9177638911, ఎలుకుర్తి హవేలీ క్లస్టర్



ఏఈఓ (పి. స్మిత)-9959799448, విశ్వనాథపురం క్లస్టర్ ఏఈఓ (పి.అఖిల)-9959799448,ధర్మారం క్లస్టర్ ఏఈఓ (ఎం. కావ్య)-9959799448 లను సంప్రదించాలని ఆపై పూర్తిచేసిన దరఖాస్తు లను వారికి అందజేయవలసిందిగా కోరారు. మండల వ్యవసాయ అధికారి.పి. హరిప్రసాద్ బాబు, 8977756278

# క్రీడలకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు

-డా:రమేష్ చంద్ర..

-జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)





ఈ నెల 30, 31 తేదీ లల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీలో గల సింథటిక్ మైదానం లో జరగబోయే 11 వ తెలంగాణ స్టేట్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ సెలెక్షన్స్ కి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. ఎన్ రమేష్ చంద్ర విచ్చేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. తదనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతం గా పిలవబడే కందనూలు జిల్లాలో మట్టిలో మాణిక్యాల వంటి క్రీడాకారులు ఉంటారని కావున ఎటువంటి చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఆరోగ్యంగా ఉంటూ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, సంయుక్త కార్యదర్శి పరశురామ్, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి , పీ డీ లు నిర్మల,సుభాషిణి,బాల శ్రీ , జ్యోతి, బాలు, బాలయ్య, కవిత మరియు పీ ఈ టీ లు రానా మల్లేష్, రాజు, జక్కా రాజేందర్, రమేష్ భాను ప్రకాష్ లతో పాటు తల్లిదండ్రులు టీచర్ మల్లయ్య, ఆంజనేయులు,తిరుపతయ్య, విజయ్, పర్వతాలు, రాజా మల్లేష్, లక్ష్మీ , మాజీ క్రీడాకారులు , క్రీడాభిమానులు ఉన్నారు.

# అంతిమయాత్రకు అందుబాటులో వైకుంఠ రథం

-మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,కి ధన్యవాదాలు

మందమర్రి టౌన్ ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గల వైకుంఠ రథం పట్టణవాసులకు అందుబాటులో లేదని పత్రికల ద్వారా మందమర్రి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోగా మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, వెనువెంటనే స్పందించి మందమర్రి పట్టణ వాసులకు అంతిమ యాత్రల వినియోగానికై వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తేవడం హర్షణీయమన్నారు. వారు వెనువెంటనే స్పందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశాడు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్.



# ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు

-మృతుని కుమార్తె పేరు మీద రూ.50 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసిన స్నేహితులు

యాచారం ఆగస్టు 10(తెలంగాణ పత్రిక ):-

తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు హార్ట్ స్ట్రోక్ తో కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు.2008-09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు.సద్గుణ చారి కి ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఆదివారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు.దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.



# సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పున్నం రాజన్న అమ్మ (పూ న్నం కొమురమ్మ) ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానాబోయినా రాజారాం, ,గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీను మండల యూత్ కార్యదర్శి గుమ్మడి వేణు,మాజీ పాక్స్ ఛైర్మెన్ మొగిలి,అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్,శ్రీధర్,రాంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# అన్న నిబద్ధతపై గర్విస్తున్నా సోదరి

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 10(తెలంగాణ పత్రిక)

రక్షాబంధన్ సందర్భంగా జహీరాబాద్ లోని యువ జర్నలిస్టు ప్రవీణ్ కుమార్‌కు ఆయన సోదరి అరుణ శ్రీ రాఖీ కట్టారు రాఖీ కట్టిన అనంతరం అరుణ శ్రీ మాట్లాడుతూ "పత్రికా రంగంలో ఎన్నో సవాళ్లు ఉన్నా, ప్రజల కోసం నిజాన్ని వెలికి తీయడంలో నా అన్న ఎప్పుడూ ముందుంటాడు. నాకు అతనిపై గర్వం ఉంది" అని తెలిపారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం చెల్లెలు-అన్నయ్యల పండుగ మాత్రమే కాదు. ఇది బాధ్యతను గుర్తు చేసే రోజు నేను ఒక జర్నలిస్టుగా సమాజానికి కూడా రక్షకుడిగా ఉండాలని భావిస్తాను అన్నారు. ప్రవీణ్ కుమార్ తన చెల్లెలికి పుస్తకాలు కొత్త దుస్తులు బహుమతిగా ఇచ్చారు ఈ చిన్న సంఘటన జర్నలిస్టు వృత్తి ప్రతిష్టను కుటుంబ బంధాలను సమగ్రంగా ప్రతిబింబించింది.



## మంచి నీటి కోసం గ్రామస్థుల పాట్లు

-పట్టించుకోని పంచాయితి కార్యదర్శి.

పరకాల నియోజకవర్గం ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలములోని హార్జ్యా తండ గ్రామములో ప్రజలు నీటి కోసం తిప్పలు పడుతూ పలు మార్లు పంచాయితి కార్యదర్శికి విన్నవించిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామములో రెండు మినీ వాటర్ ట్యాంకు లు ఉన్నా మిషన్ భగీరథ నీటి సప్లై నిర్వహణ సరిగా నిర్వహించక పోవటం తో ఇబ్బందులు పడుతున్నామని,గ్రామములో ఉన్న మంచి నీటి బావి మోటార్ కు మరమ్మత్తులు చేపించి నీటిని అందించాలని కోరిన పంచాయితి కార్యదర్శి పట్టించుకోవటం లేదని తెలిపారు .వర్షంలో సైతం చేతి పంపు నీరే దిక్క ఉతుందని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి కష్టాలని తొలగించాలని కోరుతున్నారు.నీటి కష్టాల పై త్వరలో కలెక్టర్ ను కలువనున్నట్లు వారు తెలిపారు.

## ఆగస్టు లోగా రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యసాయ అధికారి బి.సత్యాన్వేష్.

దుబ్బాక, ఆగస్టు10(తెలంగాణ పత్రిక):



అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని అక్బర్ పేట భూంపల్లి మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5 లోపు పట్టాదార్ పాస్ బుక్ పొందిన అర్హులైన రైతులు, రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ బీమా చేసుకోవడానికి 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్, రైతు బీమా నమోదు ఫామ్ ను ఆగస్టు 13 లోపు వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేసి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇదివరకు పట్టా పాస్ బుక్, పొంది రైతు బీమా నమోదు చేసుకొని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు.

## మహబూబాబాద్ మాజీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్

నర్సంపేట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి. వారి కుటుంబ సభ్యులకు 5,000 వేల ఆర్థిక సహాయం చేసి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన ప్రొఫెసర్ సీతారాం నాయక్ ఈ కార్యక్రమం...... డాక్టర్ ఉదయ్ సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోలియా నాయక్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాగూర్ విజయ్ సింగ్, ప్రత్యక్ష సింగ్ తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలకు కేఎల్ఐ డి- 82 ప్రధాన కాలువకు గండి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ సమీపంలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం యొక్క డి82 ప్రధాన కాలువ కు కురుస్తున్న భారీ వర్షాలకు గండి పడింది. ఈ ఘటన చోటు చేసుకోవడంతో సమీపంలోని వ్యవసాయ భూములలోకి పెద్ద మొత్తంలో నీరు ప్రవహించింది. దీంతో ఈ ప్రాంతంలోని పొలాలు మునిగిపోయాయి. వరద ప్రవాహంలో పదునైన పెరుగుదల కారణంగా ఏర్పడిన ఈ గండి కారణంగా అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిస్థితిని అదుపు చేయడంతో పాటు మరింత వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ఘనంగా బొబ్బాభాగ్యరెడ్డి జన్మదిన వేడుకలు

మఠంపల్లి, ఆగస్టు 10(తెలంగాణ పత్రిక )



భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన మఠంపల్లి లో గిరిజన మోర్చా జిల్లా నాయకులు బానోతు రంగా నాయక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రంగా నాయక్ మాట్లాడుతూ పేదల పెన్నిద్ధి, అన్నా అంటే నేనున్నా అంటూ అందరి వాడిగా ఉన్న భాగ్యరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బి జె పి మండల ప్రధాన కార్యదర్శి రావుల హస్సేన్ గౌడ్, మైనారిటీ మోర్చా నాయకులు ఎస్ డి రసూల్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు ఆరాల సైదులు, ఆరాల అంజి, కేతేపల్లి జోష్, కొమ్ము కోటి తదితరులు పాల్గొన్నారు.

## అల్లం ఉమారాణి ప్రధమ వర్ధంతి లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి, ఆగస్టు 10(తెలంగాణ పత్రిక )



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి అల్లం ఉషారాణి ప్రధమ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్, మండల నాయకుడు మాఖం నరసింహారావు, మాజీ ఎం పి టి సి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మేడి సామెలు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి, నాయుడు ఆంజనేయులు, అమరారపు ప్రవీణ్, గుంటూరు సుభాని, మహిముద్ తదితరులు.

## ఎస్సీ ఎస్టి ల పై జరుగుతున్న అన్యాలను అక్రమాలను డీవీఎంసీ దృష్టికి తీసుకురావాలని

-అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి

-జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 10 :-





ఇచ్చోడ మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా అధికారుల చే నియమితులైన డిస్ట్రిక్ట్ ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలన్స్ అండ్ మనోతరింగ్ కమిటీ మెంబెర్ గా ఐంద్ల శశికాంత్ ని ఘనంగా సన్మానించారు ఈ యొక్క కార్యక్రమా ముఖ్య అధితులుగా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న హాజరైనారు డీవీఎంసీ మెంబెర్ ఐంద్ల శశికాంత్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టి ల పై జరుగుతున్న అన్యాలను అక్రమాలను డీవీఎంసీ దృష్టికి తీసుకురావాలని కోరారు. అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరీ భూమన్న మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 5 లక్షలకు బదులుగా ఎస్సీ ఎస్టి లకు కు 6 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఎస్సీ ఎస్టీలో అత్యంత పేదలు ఉంటారు కాబట్టి వాళ్లకి 5 లక్షలు ఇల్లు కట్టడం ఇబ్బంది అవుతున్న సందర్భంగా వాళ్ళకి 6 లక్షలు ఇవ్వాలని చెప్పేసి అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తూ ఇప్పటికే మంజూరైన ఎస్సీ ఎస్టీలకు మంజూరైన ఇళ్లకు ఆరు లక్షల తక్షణమే ఇవ్వాలని కోరారు అలాగే జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందినటువంటి భూములను అన్య క్రాంతులకి గురై ఎస్సీ ఎస్టీ భూములను లేవట్లుగా మార్చి కబ్జాలు చేసి ఎస్సీ ఎస్టీలను మభ్యపెట్టి అక్రమంగా భూముల్ని లాక్కుంటున్నారు నిజమైన లబ్ధిదారులకు చెందాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ పెద్దలు బాపు రాజేశ్వర్, రమేష్, రాకేష్,విట్టల్ క్రాంతి కుమార్, సంజీవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పిఏసిఎస్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి ఆగస్టు 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పిఏసిఎస్ ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు ఆదివారం స్థానిక బృందావన్ కళ్యాణ మండపంలో జరిగాయి ఎన్నికలకు జిల్లాలోని అన్ని పిఏసిఎస్ సభ్యులు హాజరై అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పిఏసిఎస్ నూతన అధ్యక్షుడుగా అంతంపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట సంగమేశ్వర్ గౌడ్ కోశాధికారిగా పెద్ద మల్ల రెడ్డి మోహన్ గౌడ్ అసోసియేట్ ప్రెసిడెంట్గా చిల్లరికి సంతోష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముధోలి కృష్ణారెడ్డి నూతనంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన అంతంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా సొసైటీ సభ్యులకు సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న తాను ముందుండి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు అంతేకాకుండా కమిటీ సభ్యులు ప్రభుత్వంతో చర్చలు జరిపి సొసైటీ సభ్యుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని సొసైటీ సంఘ సభ్యులు హాజరయ్యారు అనంతరం సభ్యులకు భోజనాలను ఏర్పాటు చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి..

-సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి )



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కుమ్మరి నారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి స్థానిక 3,000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు సోప్పరి శ్రీను, గొర్రె అంజయ్య, నాయకులు డిల్లి ఆంజనేయులు, మస్కూరు జంగయ్య, పావ కంటి యాదయ్య , సొప్పరి సంతోష, సోప్పరి చిన్న జంగయ్య, రావి చెట్టి ఆంజనేయులు, సోప్పరి మల్లేష్ ,సోప్పరి మహేష్, జంగయ్య, చెన్నయ్య, యాదయ్య,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా భూ నిర్వాసితులకు న్యాయం జరగాలి

-గత కెసిఆర్ ప్రభుత్వం ఆదివాసీలను మాయమాటలతో మోసం చేసింది.

-చందా లింగయ్య దొర, మాజీ ఎమ్మెల్యే.

మణుగూరు ఆగష్టు 10, తెలంగాణ పత్రిక.



ఈనెల 12 న బీటిపిఎస్ ప్రధాన గేటు పక్కన ఆదివాసి నాయకులు కొమురం భీమ్ విగ్రహ ప్రతిష్టాపన జరపతల పెట్టామని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆదివారం స్థానిక డివిఆర్ ఫంక్షన్ హాల్లో బి.టి.పి.ఎస్ భూ నిర్వాసిత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టాపనకు మంత్రి సీతక్క ఉదయం హాజరై, విగ్రహ పతిష్టాపన చేసి మూడు గంటల వరకు కార్యక్రమంలోనే కొనసాగుతారని తెలిపారు. ఈ సందర్భంగా బి టి పి ఎస్ భూ నిర్వాసితుల గురించి చందా లింగయ్య దొర మాట్లాడుతూ.

గత కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిటిపిఎస్ ఆదివాసి భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కనీస సహాయం చేయకుండా ఆదివాసులను నిట్ట నిలువునా మోసం చేసిందని బీ టి పి ఎస్ ఆదివాసి ఉద్యోగులు, బీటీపీఎస్ భూ నిర్వాసితుల కమిటీ జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల భూముల్లో గిరిజేతరల పేర్లు చేర్చి ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు.గత ప్రభుత్వం భూ నిర్వాసితుల నష్టపరిహారం కోసం 400 కోట్ల రూపాయలు కలెక్టర్ అకౌంట్లో వేసిందని అన్నారు. అయితే ఆ బడ్జెట్ దాంట్లో 100 కోట్లు బినామీ పేరిట కొందరు పంచుకున్నారని చందా లింగయ్య దొర ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను ప్రారంభించే ముందు భూ నిర్వాసితులకు కెసిఆర్, , ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఉద్యోగాలు, మెరుగైన ప్యాకేజీ ఇస్తానని పెద్ద పెద్ద డైలాగులు కొట్టి ఆదివాసులను నిట్ట నిలువునా మోసం చేశారని తెలిపారు. బి టి పి ఎస్ నష్టపరిహార విషయంలో జరిగిన పెద్ద కుంభకోణాన్ని సమగ్రమైన ఎంక్వయిరీ కమిషన్ వేసి దోషులను శిక్షించాలని, అలాగే ఆదివాసి భూ నిర్వాసులకు ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోనైనా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చందా లింగయ్య దొర ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడ్డీ. నరసింహ రావు,రొగ్గల. రామకృష్ణ, కుంజ. వెంకట రమణ కుంద, చిడ్డం .. నాగేశ్వరరావు, మడి. నాగశంకర్, కొమరం, రాంమూర్తి, కొమరం. శ్రీను, పాల్వంచ వెంకటేశ్వర్లు, పనికి మంగమ్మల, పొడెం నర్సమ్మల, కుంజ ఆదిలక్ష్మ, పూనెం విజయ లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసమే యువత బీజేపీ పార్టీలో చేరిక

-వివిధ పార్టీలకు రాజీనామా రాణా సమక్షంలో బిజెపిలో చేరిక.

-కాషాయం కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన.

-జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.

నర్సంపేట ఆగష్టు 10 తెలంగాణ పత్రిక



చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు గుగులోత్ అరుణ్,భూక్యా సుమన్,గుగులోత్ నటరాజ్,ఆంగోత్ ప్రశాంత్,భూక్యా రాకేష్,బానోత్ రాజ్ కుమార్ భూక్యా నవీన్ ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యామని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్ ,భూక్యా హరీష్,భూక్యా వినోద్,భూక్యా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-గొల్లగూడ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 10:



నల్లగొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.ఆదివారం కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు,సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ,తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని? ఐ సి లో ఎన్ని బెడ్లు ఉన్నాయని ?అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవగలిగే వారిని వీల్ చైర్ మీద రేడియాలజీ కి తీసుకెళు _న్నట్లు డాక్టర్లు తెలిపారు . అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు ,సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం,ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు.డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్ ,ఆర్ ఎం ఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ మేయర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాంబశివారెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి తన మిత్రబృందం రామకృష్ణారెడ్డి జలగం చంద్రయ్య వేముల శ్రీనివాస్ రవీంద్రారెడ్డి కృష్ణ మల్లారెడ్డి రమాకాంత్ రెడ్డి శివకుమార్ రజినీకాంత్ జీవితేష్ రెడ్డి లు కలిసి ధనరాజ్ యాదవ్ ని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

-పేదల సంక్షేమాన్ని విస్మరించిన పాలకులు

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక




ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం మతం ప్రాంతం భాషల పేరుతో విద్వేషాలను సృష్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రాకలాడుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలోని మిడిల్ ఏరియా (24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లు) పార్టీ కార్యకర్తల సమావేశం ఎల్లం బజార్ లోని పంచతన్ జూనియర్ కళాశాలలో కామ్రేడ్ ఎస్కే హైమద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని ట్రంపు అడుగులకు మడుగులొత్తుతూ దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతుందని అయినా మన దేశ ప్రజలపై 50 శాతం దాకా ట్రంప్ పన్నులు విధించడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మతం ప్రాంతం భాష పేరుతో వైశ్యామ్యాలు రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకకపోతే ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో 42% బి సి రిజర్వేషన్లకు వెంటనే పార్లమెంట్ ఆమోదం తెలపాలని లేకపోతే బీసీ వ్యతిరేక పార్టీగా బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అలాగే రాజకీయ లబ్ధి కోసం బీసీ రిజర్వేషన్లను ముందు పెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని గతంలో బీసీలను గుర్తించకుండా అణచివేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో బీసీ జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను ఆమోదించి చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ నగరం ఎంతో వెనుకబడి ఉందని అందులో మిడిల్ ఏరియా అయినా రామన్నపేట ఎల్లం బజార్ మండి బజార్ చార్ బౌలి గిర్మాజీపేట లక్ష్మీపూర్ ఎల్బీనగర్ తదితర ఏరియాలని అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయా డివిజన్లోని కాలనీలా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి డెవలప్ చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) మిడిల్ ఏరియా కన్వీనర్ గా మహబూబ్ పాష

వరంగల్ నగరంలోని 24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్స్ మిడిల్ ఏరియా ఎంసిపిఐ(యు) కన్వీనర్ గా కామ్రేడ్ మహమ్మద్ మహబూబ్ పాష ఏరియా కమిటీ సభ్యులుగా ఎస్కే హైమద్ కీర్తి శ్రీనివాస్ ఎస్.కె హాజీమ్ ఎండి అజ్మత్ ఎండి హైమత్ సయ్యద్ ఆదామ్ ఎండి ఫిరోజ్ ఎండి షేరు లతో కమిటీ ఎన్నికైనట్లు పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ప్రకటించారు. ఆయా మున్సిపల్ డివిజన్స్ లలో సమస్యలపై సర్వే నిర్వహించి పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగరం సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావు పల్లి లో కెసిఆర్ కీట్ల పంపిణీ

ఇల్లంతకుంట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఆదివారం బాలింతలకు కెసిఆర్ కిట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతన్నారు. పేదింటి అడబిడ్డల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన కేసీఆర్ కిట్ పథకాన్ని రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని నిలిపివేయగా ఈ జన్మదిన వేడుకల సందర్భంగా కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా బాలింతలకు కేసీఆర్ కిట్ల పథకానికి శ్రీకారం చుట్టారని కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి అని కేసీఆర్ కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో అడినేటర్ చెరుకుపల్లి రాజి రెడ్డి మాజీ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఎంఢ్ర చందన్ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపెల్లి తిరుపతి సినియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఐరెడ్డీ, రవీందర్ రెడ్డి, వీర రెడ్డి మాజీ ఉప సర్పంచ్ దుద్దెడ బాల గౌడ్ జెట్టి వేంకటేశం సొల్లు కనకయ్య, జెట్టి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేయాల్సిందే

-సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

-సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన

సదాశివపేట,ఆగస్టు 10, (తెలంగాణ పత్రిక )



42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాల్సిందేనని, రిజర్వేషన్లకు మతం రంగు పులమడం సిగ్గుచేటనీ , బిజెపి పార్టీ ద్వంద వైఖరి విడనాడాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ చౌక్ దగ్గర బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42% బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి ఆమోదం కోసం పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా మోసం చేస్తుందన్నారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని, అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి విభజన, విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ల సాధనకై రాజీలేని పోరాటాలు చేయాలని కాంగ్రెస్ పార్టీకి సూచించారు.ఆ దిశగా అఖిల పక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రం పై పోరాడాలన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం చేసే పోరాటంలో రాజిపడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనిల్, ఎండీ ఖయ్యూం ,శ్రీశైలం , మల్లేశం ఆనంద్ ,శ్రీనివాస్, మనిశ, రాజేష్ ,భాస్కర్ ,ఆరెకటక సంఘం జిల్లా అధ్యక్షులు కే రామదాసు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 15 నుండి రామారెడ్డి లో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్



కామారెడ్డి ,ఆగస్టు 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ఆగస్టు 15 నుండి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రామారెడ్డి మెగా ఇందు ఫుట్బాల్ యూత్ అసోసియేషన్ వార్ ప్రతినిధులు తెలిపారు ఈ టోర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు పాల్గొన్నారు ఫుట్బాల్ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు జట్లు నిర్వాహలను స్వయంగా కలిసి పేర్లు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

# దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన కోటిలింగాల ఆలయ కమిటీ సభ్యులు

వెల్గటూర్ ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)





పెంబట్ల శ్రీ దుబ్బా రాజేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్- కాంతకుమారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల నూతన ఆలయాకమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పూజారులతో అభిషేకం చేయించడం జరిగింది. వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, ఆ దేవుణ్ణి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్,రాపాక కోటి,బుద్దే రవి, మెరుగు శ్రీనివాస్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంధర్ రెడ్డి, ధర్మ కర్త పంగ కిష్టయ్య, శివ,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజరాజేశ్వరి, పోచమ్మ దేవతల బోనాల ఉత్సవాలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి, పోచమ్మ దేవతల బోనాలు, జాతరలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జక్కుల కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, పీఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, వాపుల శ్రీనివాస్, శ్రీశైలం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో గెలిచి చూపించాలి

-ఖబర్దార్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

-బహిరంగ క్షమాపణ చెప్పాలి

-అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్సింగి ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భాష ఎప్పుడూ కొత్తగానే ఉంటుందని అనవసరంగా దళిత మంత్రులపై దళితులపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఒక పార్టీకి మద్దతు పలుకుతూ దళితులను విమర్శించడం సిగ్గుచేటని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ మండల ఫిషర్మెన్ చైర్మన్ సుధాకర్ అన్నారు.నార్సింగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటుకు డబ్బులు చెల్లించి కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచారని ఎద్దేవా చేసారు.కొత్త ప్రభాకర్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో గెలిచి చూపించాలని సవాలు చేసారు.ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి అయి ఉండి స్థాయిని మరిచి దళిత మంత్రులను విమర్శించడం తో పాటు ఒక జిల్లా కలెక్టర్ ను సైతం విమర్శించేలా మాట్లాడడం ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమని మండి పడ్డారు.కొత్త ప్రభాకర్ రెడ్డి తన వ్యాఖ్యల పై దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ,లేని పక్షంలో దుబ్బాక నియోజకవర్గం లో పర్యటించకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి,బక్కన్నగారి సంపత్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రుక్కుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఆటో జానీ, నాయకులు జహీర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సంబరాన్ని నింపిన రాఖీ పౌర్ణమి వేడుకలు

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 9( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని 26 గ్రామాలలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. అనురాగ ఆప్యాయతలకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు పల్లె పల్లె నా సంబరం నింపాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదమ్ములకు రాఖీ కట్టేందుకు, అక్క చెల్లెలు సంతోష సంబరాలతో రాఖీలు కొనుగోలు చేసి, ఆనంద ఉత్సవాల నడుమ రాఖీ నీ కడుతూ, చల్లగా వర్ధిల్లాలంటూ అన్నదమ్ములను దీవనర్తులిస్తూ అన్నదమ్ములకు రాఖీలు కడుతూ. స్వీట్లు నోట్లో పెడుతూ.. కుటుంబ సమేతంగా సంతోషంగా గడిపారు. అనంతరం అక్కాచెల్లెళ్లను చీరెశారెలతో సంబురంగా సాగనంపారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట పైన ప్రత్యేక పూజలు నిర్వహణ

-డిసిసి ఉపాధ్యక్షులు, వలిగొండ మండలం మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.



తెలంగాణ పత్రికా వలిగొండ మండలం ఆగస్టు 10.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట పైన వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వలిగొండ మండలం జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ స్వామి రథం,ఏర్పాటు చేసినారు . వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు, ఈ కార్యక్రమంలో మచ్చ గిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి చైర్మన్ నరేష్ రెడ్డి, వాకిటి శరత్ పవన్ రెడ్డి తుమ్మల కృష్ణారెడ్డి జంగారెడ్డి నరేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ సభ్యులు దామెర అంజయ్య కొప్పుల బాలరాజు మత్స్యగిరి పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాసరెడ్డి



నార్సింగి ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశం గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదం స్వీకరించారు.మల్లేశం గౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు ప్రతి వ్యక్తి జీవితంలో నూతన గృహ నిర్మాణం అనేది ఒక కలగా ఉంటుందని ఆ కలను సార్ధకం చేసుకునేందుకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటే తప్ప నూతన గృహ నిర్మాణం చేపట్టలేమని నూతన గృహం నిర్మాణం చేసుకున్న మాజీ ఎంపీటీసీ మల్లేశం గౌడ్ ను చెరుకు శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి,బక్కన్న గారికి సంపత్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే బోయిన లచ్చమ్మ దశదినకర్మ ఘనంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 10.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో వడ్డెబోయిన లచ్చమ్మ పరమపదించినారు. వారి దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ జక్క నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు వడ్డే పోయిన వెంకటేశం ధనలక్ష్మి శిరీష అకిరా వడ్డే బోయిన శ్రీనివాస్ లక్ష్మి మధు మంజుల, కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎంపీ బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ఇల్లంతకుంట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల బిజెపి పార్టీ నాయకులు ఆదివారం ఎంపీ బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పలు సమస్యల గురించి మాట్లాడమని.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నూతనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి.మహేష్ చిమ్మన గోట్టు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు వజపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



ఇల్లంతకుంట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదివారం శ్రీ మల్లేశ్వర రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రజక సంఘం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గ అధ్యక్షులుగా అంతగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తాడూరి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాడూరి అనిల్, కోశాధికారిగా తాడూరి అనిల్ ను కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్ ప్రశాంత్ ప్రకాష్ లచ్చయ్య రవి అనంతగిరి పరుశురాం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు అంతగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గ్రామంలో మండలంలో సంఘానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులతో పాటు కులస్తులు పాల్గొన్నారు.ద

## నర్సింగాపూర్ లో 681 ఇన్సూరెన్స్ పాలసీలు చేయించిన హరి హర ట్రస్ట్



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 9( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరి హర క్షేత్ర పోషక సమితి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో వ్యక్తిగత ప్రమాద బీమా 681 పాలసీలను చేయించడం జరిగింది. వారికి అది వారం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బాండ్ల పంపిణీనిర్వహించడంజరిగింది.నరసింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల క్రీ సత్తయ్య సునీత దంపతుల కుమారుడు అశోక్ కుమార్ కి చదువుకోవడానికి ఆర్థికంగా లేనందున అట్టి సమాచారాన్ని ట్రస్టు సభ్యులకు తెలుపగా ట్రస్ట్ సభ్యులు గంగాడి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి అజ్ఞాతదాత 10,500/- రూపాయలు వారికి ట్రస్ట్ సభ్యులచే ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పత్తి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి వేణు, గిరవేన సమ్మయ్య, కొక్కుల సమ్మయ్య, నల్ల సమ్మిరెడ్డి,వంగల కొండల్ రెడ్డి, జూను తుల రమ, చింతల లింగారెడ్డి, సబ్బని శ్యామ్, కట్కూరి అనంతరెడ్డి పాలసీదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

-రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



ఆమనగల్లు ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన ఆవునిగౌని కృష్ణయ్య గౌడ్ శనివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి కృష్ణయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం కృష్ణయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రంగయ్య వసంత నాయకులు రమేష్ మల్లేష్ రవి రామచంద్రయ్య రవి రాములు రాజు శ్రీను కృష్ణయ్య చందు శ్రీకాంత్ కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ సంబరాలు

కోదాడ :ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)



ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని అన్ని కులస్తుల సహకారంతో ఊరి పెద్ద కాపు సౌజన్య శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద నుంచి మొదటి బోనం ను డప్పుల నడుమ బోనాల పోతురాజు స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో అందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పల్లె నాగేశ్వరరావు,స్నేహశీలి గాయం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లేక్కి గురువమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ పూసపాటి రామారావు, మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మట్టపల్లి మదన్ మోహన్ రావు, మిరియాల అంజయ్య, బాలే బోయిన వెంకటయ్య, ముదిరాజ్ పెద్ద కొండలు, డీలర్ నాగేశ్వరరావు తదితరులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు అందించిన మల్లుగారి నర్సగౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 10



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగలగూడెం కాలనికి చెందిన కొండి మనెవ్వ అనే నిరుపేద మహిళ కూతురు వందన వివాహానికి ఆర్థిక పరిస్థితి బాగోలేదని కాలనీకి చెందిన పెద్ద మనుషులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వారు తక్షణమే స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన మనవ్వ కూతురు వందన వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు నర్సగౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి,పిట్ల శ్రీధర్. బండ రమేష్, గన్నె నాగరాజు, మాదిత్య, సతీష్,బరిగల శ్రీనివాస్,మేడిపల్లి సతీష్, బొడ్డేటి సాయిలు,పెంద్యాల నర్సింలు, ఎగదండి అనిల్, పిట్ల రాజమల్లు, దినేష్ తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు రామంచ విద్యార్థులు

-జిల్లా స్థాయి అత్య పాత్య క్రీడలో ప్రతిభ

-రాష్ట్ర స్థాయి 17 ఏళ్ల లోపు బాలు జట్టులో స్థానం

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు10 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్య పాత్య క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. రామంచ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అవినాష్, రాజేందర్ అనే ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్య పాత్య పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ తెలిపారు. అత్య పాత్య జిల్లా అసోసియేషన్ అధ్యర్యంలో కొండపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 17 సంవత్సరాల లోపు బాల, బాలికల జిల్లా స్థాయి అత్య పాత్య



క్రీడా పోటీలలో అవినాష్, రాజేందర్ చక్కటి ప్రతిభ కనబరిచారు. వీరి ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు వీరిని రాష్ట్ర స్థాయి అత్య పాత్య క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. త్వరలో అత్య పాత్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే 17 సంవత్సరాల లోపు రాష్ట్ర స్థాయి బాలుర అత్య పాత్య క్రీడా పోటీలలో జిల్లా జట్టు తరపున ఆడుతారని ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ తెలిపారు. జిల్లా స్థాయి అత్య పాత్య క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు అవినాష్, రాజేందర్ లతో పాటు వీరికి అత్య పాత్య క్రీడలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సంతోషి లను ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ, ఉపాధ్యాయులు కత్తి మల్లయ్య, రామిని భాస్కర్, గంగా భవాని, నిర్మల, నరేందర్ , ఎల్.వి.శ్రీనివాస్, జమున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ రాచకొండ శ్రీదేవి, గ్రామస్తులు అభినందించారు.

# మేడ్చల్ జరిగే సీపీఐ పార్టీ రాష్ట్ర నాలుగో వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

-పోస్టర్ ను ఆవిష్కరించిన సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి కదారి రాములు

వేములవాడ, ఆగస్టు,10, తెలంగాణ పత్రిక.

వేములవాడలో,సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కదారి.రాములు ఆధ్వర్యంలో మేడ్చల్ లో జరిగే సీపీఐ పార్టీ రాష్ట్ర 4 వ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కదారి.రాములు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని,44 కార్మిక చట్టాల నుండి 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి,కార్మికుల కనీస వేతనాల చట్టం,సమ్మె హక్కు లాంటివి తొలగించే ప్రయత్నం చేస్తోందని,కార్మిక చట్టాలను కాపాడవల్సిన బాధ్యత మనందరిపైన ఉందని,12-13 గంటల పనిని రద్దు చేసి,8 గంటల పని విధానం అమలు చేయాలని,శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని,రాష్ట్ర



ప్రభుత్వం ఆసరా పెన్షన్ ల పెంపు హామీ అమలు కాలేదని,పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలని,రేషన్ కార్డులు ఇవ్వాలని,అర్హులైన పేద వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ లు అందించాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దారులకు వెంటవెంటనే పూర్తి స్థాయిలో 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,60 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వేములవాడ తిప్పాపురం,ఎల్లమ్మ వద్ద ఎస్సీ రైతులకు చెందిన జాగలు బ్లాక్ లిస్టు నుండి తొలగించి రైతులకు ఇవ్వాలని,నాంపల్లి పల్లగుట్టలో ఎస్సీ, ఎస్టి, మైనార్టీ కులాలకు చెందిన రైతుల జాగలను వారికి ఇవ్వాలని,తిప్పాపురం,ఘుడిదికుంట,మర్రిపెల్లి స్థలాలను దళితులకు అందించాలని,మర్రిమడ్ల కొండం చెరువు లోని 80 ఎకరాల పోడు భూములను రైతులకు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.అలాగే వేములవాడలో రోడ్ వెడల్పు కార్యక్రమం చేయడం బాగుందని,మట్టిని తొలగించకపోవడంతో ఎంతో మంది అడ్డం పడుతున్నారని,ఇద్దరి చేతులు కూడా విరిగాయని,రాత్రి పూట వీది లైట్ లు రాక మహిళలు ఇబ్బంది పడుతున్నారని,రాబోయే స్థానిక ఎన్నికల్లో సీపీఐ పార్టీ ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచులు,వార్డ్ మెంబర్, కౌన్సిలర్ లుగా పూర్తి స్థాయిలో పోటీలో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల. దేవరాజు,గాజుల.పోశెట్టి,కోరేపు.క్రాంతి,కోరేపు.శ్రీను,పెంట.శ్రీను,తాటికార్ల. ఎల్లయ్య, పెంట.లింగం,విక్రమ్ తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ వర్కర్ మృతి

-గుండె పోటు తో మృతి చెందిన వ్యక్తి కి 10 లక్షల ఎక్స్ గ్రేసీయో ఇవ్వాలి

-నెమ్మాది వెంకటేశ్వర్లు

మోతె , ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

ఆదివారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ అను వ్యక్తి గుండె పోటు తో మృతి చెందారు ఆ వ్యక్తి గ్రామ పంచాయతీ నందు మల్టి పర్పస్ వర్కర్ గా పని చేస్తున్నాడు ఆ వ్యక్తి కి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్ గ్రేసీయో ఇవ్వాలని గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం మండలపరిధిలోని రాయి పహాడ్ గ్రామ పంచాయతీ వర్కర్ లక్ష్మీ నారాయణ ( 35) గుండె సంబంధించిన వ్యాధితో ఖమ్మం లో ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చికత్స పొందుతు మృతి చెందటం జరిగిందని. తెలిపారు లక్ష్మీ నారాయణ మృత దేహం పై నెమ్మాది వేంకటేశ్వర్లు సీఐటీయూ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు



అనంతరం ఆయన మాట్లాడుతూ రావి పహాడు గ్రామ పంచాయతీ లో మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న లక్ష్మీ నారాయణ అతి చిన్న వయస్సు లో గుండె సంబంధించిన వ్యాధితో బాధ పడుతూ మరణించడం బాధా కరమని అన్నారు లక్ష్మీనారాయణ కు పది సవంత్సరాల లోపులో ముగ్గురు ఆడపిల్లలు ... డ్యూటీ లో క్రమం తప్పకుండా క్రమ శిక్షణ తో పని చేస్తూ గ్రామం లో అందరి మన్ననలు పొందుతూ చిన్న వయస్సు లో తండ్రి ని కోల్పోయిన పిల్లలకు భార్య కు దిక్కు మొక్కు లేకుండా ఉండటం బాధాకరం మని డ్యూటీ లో ఉంటూనే గుండె పోటు రావడం తో చనిపోయిన లక్ష్మీ నారాయణ కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ,50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతీ కార్మికుని కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, జిల్లాలో ఈ యస్ ఐ హాస్పటల్ ని ఏర్పాటు చేయాలని నెల నెల వేతనాలు నేరుగా వర్కర్స్ ఖాతాలో వేయాలని దహన సంస్కారాలకు 25 ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు . ఎంపీడీవో ఆంజనేయులు ప్రభుత్వం ద్వారా పది వేల రూపాయలు దహన సంస్కారాలకు అందించారు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీను , జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవి , సీఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీను , ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు వెలుగుమధు , పొడపంగి ఈదయ్య తదితరులతో పాటు 29 గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బంజారా సంస్కృతిని చాటి చెప్పే పండుగ తీజ్

-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

-లంబాడీల సంస్కృతిని కాపాడడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

-మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

ఆమనగలు ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండగ ముఖ్యమైనవి. శ్రావణమాసంలో పెళ్లికాని బంజారా అమ్మాయిలు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



సద్గురు సేవాలాల్ మహారాజ్ వారసులుగా బంజారాల తమ సంస్కృతి సాంప్రదాయం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బంజారాలకు లిపి లేకున్నా వారి సంస్కృతి సాంప్రదాయాల్లో, భాషలో ఏ మాత్రం మార్పు లేదని తెలిపారు. కలిసికట్టుగా అందరూ ఒక్కతాటిపైకొచ్చి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించుకోవాలని



సూచించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, నాయకులు పాండు నాయక్, శ్రీను నాయక్, శ్రీకాంత్, రాజు, కిషన్, దీప్లా, నాగ్య, రేఖ్య, భిక్య , బలరాం, విగ్నేష్, రమేష్, భీమ, శ్రీను,రెడ్యా , దేవ్ ,లక్య , శివ, నాయకులు తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్



తెలంగాణ పత్రిక మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్ ఆగష్టు 10

హక్కుల సాధనకు నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఎఫ్) అని జర్నలిస్ట్ తుడుం జితేందర్ అన్నారు. ఆదివారం డీజేఎఫ్ 5వ మహాసభ పెద్దపల్లిలో నిర్వహించారు. ఈ మహా సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై జనం పవర్ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.అర్.కే గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ జనం పవర్, వాస్తవం పేపర్ వ్యవస్థాపకులు, డిజేఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి మారుతి , ప్రధాన సంపాదకులు,డీజేఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ... అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెన్నులే గన్నులై గర్జించాలని అన్నారు. వర్కింగ్



జర్నలిస్టుల హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తుంది. చిన్న, పెద్ద పత్రికల తేడా లేకుండా అక్రిడిటేషన్ల తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల హక్కులకై పోరాడుతున్న ఏకైక యూనియన్ డి జె ఎఫ్ అని అన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎప్పటికప్పుడు యూనియన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. పాదయాత్రలు, నిరాహార దీక్షలతో సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ డి జె ఎఫ్ అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, హెల్త్ కార్డుల జారీ, ఇన్సూరెన్స్ లాంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరికలను తీర్చే వరకు డీజేఎఫ్ పోరాటం ఆగదని అన్నారు. పాత్రికేయులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, 60 సంవత్సరాలు నిండిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పాత్రికేయులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై అంగవైకల్యం కలిగిన వారికి, చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జర్నలిస్టులకు ప్రకటించిన రాయితీలు, పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఫోర్త్ ఎస్టేట్ గా పనిచేస్తున్న పత్రిక రంగంలోని పాత్రికేయులకు పత్రిక సంస్థలు జారీ చేసిన ఐడి కార్డులను ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. పేదరికంలో మగ్గుతున్న జర్నలిస్టుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పది లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్న ఏకైక సంఘం డీజేఎఫ్ అని, డిజేఎఫ్ సంఘం తెలిపారు.

# దొమ్మరి వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం

మందమర్రి టౌన్ ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ లో ఉన్న దొమ్మరి వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు పొన్నారం, వెంకటాపూర్ గ్రామ రైతులకు సంబంధించిన లేమూరు చెరువు కాలువ మరమ్మత్తుల కొరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది,మందమరి మండలం వెంకటాపూర్ గ్రామంలోని దొమ్మరీ వాగు పై బ్రిడ్జి లేకపోవడంతో రైతులకు మరియు గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారూ ఈ యొక్క దొమ్మరి వాగు పై నుండి సుమారు వెయ్యి మంది రైతులు 500 ఎకరాలు పొలం పండించడానికి వెళ్లినటువంటి ప్రధానమైనటువంటి వాగు వర్షాకాలంలో వర్షం పడినప్పుడు పొలం పనులకు వెళ్లడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు రైతుకు సంబంధించినటువంటి పొలాలకు కావలసిన వడ్ల బస్తాలు యురియా బస్తాలు ఇతర సామాగ్రి తీసుకెళ్లడానికి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని కోరడం జరిగింది,పొన్నారం మరియు వెంకటాపూర్ గ్రామంలోని రైతులకి లేమూరు చెరువుకు సంబంధించి కొన్ని సంవత్సరాల నుండి లేమూరు చెరువు మరమ్మతులు



చేయకపోవడంతో రైతులకు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ చెరువు కింద 500 ఎకరాల పొలలు సాగుచేస్తున్నారు కాలువ సరిగ్గా లేక వర్షాకాలం పంటకే పరిమితం అవుతున్నారు రెండో పంట ఏసంగి పంటకి రైతులు పొలాలను వదిలేయడం జరుగుతుంది కావున, కాలువ దూరాన్ని పొడిగించి నూతనంగా నిర్మించాలి,తూము నుండి నీరు వదిలినప్పుడు నీరు వృధా పోకుండా కాలువ పూర్తిగా చిట్టచివరి వరకు కట్టాలి,రెండవ తూముకి గేటు సరిగ్గా లేకపోవడంతో పంట పొలాలకు నీరు పోవడం లేదు, లేమూరు చెరువు కింద రెండు తుమ్ములున్నాయి రెండు తుమ్ములకు కూడా మరమ్మత్తులు జరిపించి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని చెప్పి కోరడం రైతులు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వంజరీ వెంకటేష్, రెడ్డి రాజుల సాయికిరణ్, కంది ప్రదీప్ కుమార్, గంజి రాజేష్, సిద్ధన లక్ష్మణ్, మాసు రమేష్,మనుబోతుల రమేష్ సురిమిల్ల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# ఫసల్వాదిలో ఉచిత నృత్య శిక్షణ కార్యక్రమం

సంగారెడ్డి ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి .

సంగారెడ్డి మండలం పసలవాది శివారులోని శ్రీ శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం ఉచిత నృత్య శిక్షణ కార్యక్రమాలు జరిగినవి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉచితంగా నృత్య కార్యక్రమాలు నేర్చుకోవాలని లక్ష్యంతో వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రకారం విద్యార్థులు కలిసికట్టుగా నూతన కార్యక్రమాలు చేయడం నేర్చుకోవాలని ఆయన సూచించారు. నేను ఇక్కడ నేర్పింది గా కాకుండా మీరు రోజు ఇంట్లో గాని గ్రౌండ్ లో గాని శిక్షణ



నేర్చుకోవాలని ఆయన తెలిపారు. లేదా జ్యోతిర్ వాస్తు విద్యాపీఠంలో ప్రతి ఆదివారం ఉచిత ముఖ్య కార్యక్రమం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు అందరూ వచ్చి నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ యొక్క కార్యక్రమానికి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ విద్యార్థులకు శిక్షణలో పాల్గొన్నారు. ఏ శిక్షణ తీసుకున్న



విద్యార్థులు పట్టుదలతో సాధించడమే మన యొక్క టార్గెట్ అని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్నటువంటి ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు చాలా మంది మంచి టార్గెట్ వెళ్లిపోయారని ఆయన సూచించారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

గుండాల, తెలంగాణ పత్రిక :

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆదివారం గ్రామ దేవతలు ముత్యాలమ్మ,మహంకాళి, రేణుక ఎల్లమ్మ మారెమ్మ దేవతలకు గ్రామాలలో డప్పు చప్పులు శివశక్తుల విన్యాసులతో గ్రామ సమీపంలో ఆలయాల వద్దకు వెళ్లి అమ్మవారికి మొక్కులు తీసుకున్నారు. శ్రావణమాసం ఆదివారం భక్తులు అమ్మవారి మొక్కల్లో భాగంగా మహిళలు మొక్కులు తీర్చుకున్నారుఇందులో భాగంగా వారు ఆయా దేవాలయాల విద్యుత్ దీపాలతో అలంకరించి చల్లని పందిర్లు మామి డాకులతో ఆలయాలను అలంకరించి గ్రామంలో పండుగ వాతావరణం లో బోనాలు ఉత్సవాలు ముగించారు.







# పీఆర్టీయూ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా లక్ష్మీనారాయణ

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూ టీఎస్) సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నారాయణ రావుపేట మండలం ఏదుల్లవాడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ గా పని చేస్తున్న నీరడి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక



పత్రాన్ని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర్ శర్మ, పీఆర్టీయూ అభ్యర్థిగా ఎమ్మెల్సీగా పోటీ చేసిన వంగ మహేందర్ రెడ్డి ఆదివారం సిద్ధిపేటలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణకు అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నారాయణరావు పేట మండల శాఖ అధ్యక్షుడు ఎర్రవెల్లి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి, నజీమ్ బాబా, సీనియర్ నాయకులు మట్ట మల్లారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నీరడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి నరేష్.**

దుబ్బాక, ఆగస్టు10 (తెలంగాణ పత్రిక):

రైతులు రైతు భీమా పథకంకు దరఖాస్తు చేసుకోవాలని రాయపోల్ మండల వ్యసాయాధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు జూన్ 05 వరకు కొత్త పట్టాదారు పాసు బుక్ వచ్చిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకొవాలని అన్నారు. రైతు భీమా దరఖాస్తు 13 ఆగస్టు 2025 వరకు చేసుకోవాలన్నారు. దరఖాస్తు



చేసుకోవడానికి రైతులు దరఖాస్తు ఫారం , రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ , రైతు ఆధార్ కార్డు జిరాక్స్ , నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను సంబంధింత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు మాత్రమే రైతు భీమా పథకానికి అర్హులు అన్నారు. ఇంతకు ముందు రైతు భీమా చేసుకొని ఏమైనా మార్పులు చేసుకోవాల్సిన వారు 12 ఆగస్టు వరకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి అన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే నాయకుడు బట్టి విక్రమార్క

**-రాష్ట్ర కాంగ్రెస్ యువ నేత బీపీ నాయక్.**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అని రాష్ట్ర కాంగ్రెస్ యువ నేత బీపీ నాయక్ ఆదివారం వ్యాఖ్యానించారు.వంగవీడు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం గురించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ముందు చూపుతో వ్యవహరించి కోట్ల రూపాయలు నిధులు కేటాయించి 50 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించి రైతులు కళ్ళల్లో వెలుగును నింపిన ఘనత మల్లు భట్టియక్రమార్క కే దక్కుతుందని చెప్పారు.రైతు బంధువుగా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే నాయకుడని ఈ ప్రాజెక్టు రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపిందని ఆయన తెలియజేశారు.ఈ పథకం ద్వారా భూములను సస్యశ్యామలం చేయటం బట్టి విక్రమార్క ధ్యేయమని ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు గర్వకారణం అని చెప్పారు.రైతులు ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ హర్షిత రేఖలు వ్యక్తం చేస్తున్నారని ఇది భవిష్యత్తు తరాలకు కూడా లబ్ధి చేకూర్చే పథకమని ఆయన అభివర్ణించారు.ఈ ప్రాజెక్టుకు ఖమ్మం జిల్లాలోని మధిర మరియు ఎర్రిపాలెం మండలాల్లోని చివరి ఆయకట్టు భూములకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తుందని దాదాపు 50 వేల ఎకరాలకు నీటిని అందించే ఈ పథకం తక్కువ వ్యయంతో రూపొందించబడిందని ఇంత గొప్ప ప్రాజెక్టుని ఏ ప్రాంతంలో చేపట్టటం రైతుల పాలిట వరమని చెప్పారు.సాగునీటి సమస్య పరిష్కారం గతంలో నాగర్జున సాగర్ నీరు ఆంధ్రప్రదేశ్లో 30 కిలోమీటర్ల ప్రవహించి తిరిగి తెలంగాణకు చేరిందని దీనివల్ల చివరి ఆయకట్టు భూములకు నీరు అందడంలో ఆలస్యం జరిగిందని ఈ ప్రాజెక్టు ద్వారా ఈ సమస్యను తొలగించి నీటి సరఫరాను సమర్ధవంతంగా చేస్తుందని నీటి సరఫరా విధానం నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి 500 క్యూసెక్కుల నీటిని వైరా నదిలోకి మళ్లించడం జరుగుతుందని బిపి నాయక్ వివరించారు.వంగవీటి వద్ద చెక్ డాం మరియు మూడు పంపు హౌస్ ల ద్వారా నీటిని ఎత్తిపోస్తారని మీరు మైలవరం బ్రాంచ్ కెనాల్ జమలాపురం మేజర్ కెనాల్ మరియు నిదానపురం మేజర్ కెనాల్కు సరఫరా అవుతుందని జోన్ మార్పు ఖమ్మం జిల్లాలోని 17 మండలాల ఆయకట్టు జోను మూడు నుండి జోన్ రెండు కిందకు మారుతోందని చెప్పారు.ఇది సాగునీటి సరఫరాను మరింత



సులభతరం చేస్తుందని రైతులకు లబ్ది ఈ పథకం ద్వారా 18 వేల ఎకరాలకు ప్రస్తుతం అందుతున్న నీటితో పాటు అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు రెండు పంటలు సాగు చేసుకోగలుగుతారని దీని ద్వారా వ్యవసాయ ఉత్పాదికత మరియు రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు.ఇటువంటి గొప్ప మహత్తర పథకాన్ని ప్రజలకు అందించినటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క దక్కుతుందని ప్రజల హృదయాల్లో రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని బిపి నాయక్ కొనియాడారు.

# మూడపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ నీ కలిసిన సంఘ సభ్యులు



చందుర్తి, ఆగస్టు, 10, తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి మున్నూరు కాపు సంఘ నిర్మాణానికి నిధులు మంజూరకై విన్నవించగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, వెంకటి, గోలి రాంరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్, చంద్రయ్య, సేరు శ్రీను, గోలి నరసయ్య, గోలి రవి, గోలి తిరుపతి, నారాయణ, శ్రీనివాస్, నరేష్, కరుణాకర్, గోలి ప్రకాష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చన్నుపల్లి గ్రామ ముత్యాలమ్మ బోనాల పండుగ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



అనంతగిరి : ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక)

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. అనంతగిరి మండల పరిధిలోని చన్నుపల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలం తా సుఖ సంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య, ముసుకు మధుసూదన్ రెడ్డి,తంగేళ్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.ం

# ప్రతిభ పురస్కారం అందజేత

గుండాల, తెలంగాణ పత్రిక:

హెచ్ఆర్పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాల పంపిణీలో భాగంగా డిజిటల్ మీడియా విభాగంలో ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని రాజు (టీసిక్స్ )కు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును ఆదివారం రవీంద్ర భారతి లో జరిగిన సమావేశంలో స్వర్ణ గిరి ఆలయ ఫౌండర్ రామారావు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు.



# మారముల్ల కొమురయ్య కుటుంబాన్ని పరమర్శించిన పలువురు నాయకులు..



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 9 ( తెలంగాణ పత్రిక).

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మారముల్ల కొమురయ్య నాన్న చంద్రయ్య మరణించిన సందర్భంగా అదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, అడ్తిదారుల సంఘం మాజీ అధ్యక్షులు ఎగిత అశోక్ అడ్తిదారుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సల్పాల శ్రీనివాస్,సదానందం,బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ జెకె నియోజకవర్గ నాయకులు జవ్వాజి చిరంజీవి, రాపర్తి అఖిల్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో హలో ముదిరాజ్ చలో హైదరాబాద్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 10:

హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఈ సందర్భంగా పెబ్బేరు ముదిరాజ్ యువజన సంఘం వారు గోనెల అరవింద్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12వ తారీకున కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో జరగబోయే తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కార్యక్రమాన్ని పెబ్బేరు ఉమ్మడి మండలం ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజులకు పిలిపునిచ్చారు.



అందులో భాగంగా ముఖ్యమైన డిమాండ్ ముదిరాజులను బిసి-డి గ్రూప్ నుండి బిసి-ఎ గ్రూపులోకి చేర్చాలి. ముదిరాజ్ కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలి. నామినేటెడ్ పదవులలో దామాష ప్రకారం ముదిరాజులకు రెండు ఎమ్మెల్సిలు ఐదు కార్పొరేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కేటాయించలి, మహబూబ్‌నగర్ జిల్లాను పండుగల సాయన్న జిల్లాగా మార్చాలి. పండుగల సాయన్న వరవీ కృష్ణస్వామి జయంతులను అధికారికంగా గుర్తించాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి అన్ని అన్నారు.

## పదవ తరగతి మెమో పోయినది

గరిడేపల్లి ఆగష్టు 10 (తెలంగాణ పత్రిక )

జీరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గత వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో జరిగింది.బాధితుడు మహేశ్వరపు సాయి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 02 వ తారీఖున పదవ తరగతి మెమో జీరాక్స్ తీపించడానికి బైక్ కవర్ లో పెట్టి కల్మల్ చెరువు నుంచి గరిడేపల్లి వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను జడ్పీ పి పాఠశాల కల్మల్ చెరువు లో 2017-18 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 1830101612 అని తెలిపాడు. సర్టిఫికెట్ లు దొరికినవారు 8297455237 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## అల్లం ఉమారాణి ప్రధమ వర్ధంతి లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లి, ఆగస్టు 10(తెలంగాణ పత్రిక )

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి అల్లం ఉషారాణి ప్రధమ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్, మండల నాయకుడు మాఖం నరసింహారావు, మాజీ ఎం పి టి సి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మేడి సామెలు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి, నాయుడు ఆంజనేయులు, అమరారపు ప్రవీణ్, గుంటూరు సుభాని, మహిముద్ తదితరులు.

## చేగుంట మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ జాతర ఉత్సవంలో పాల్గొన్న అయిత పరంజ్యోతి

మెదక్ జిల్లా చేగుంట మండలం తెలంగాణ పత్రిక 10/08/2025



చే మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్ర పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన శాలువాతో సన్మానించారు ఇట్టి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కర్నే రాములు, కర్నే నర్సింలు, స్టాలిన్ సిరిగోజి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో మంత్రుల సందడి

-క్రీడాకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ పత్రిక మధిర (10.08.2025)



మధిర ఇండోర్ స్టేడియం నేడు మంత్రుల రాకతో క్రీడాస్ఫూర్తితో కళకళలాడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్లు, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి స్టేడియాన్ని పరిశీలించారు. రాష్ట్ర క్రీడా మంత్రిగా వాకాటి శ్రీహరి గారు ప్రత్యేకంగా హాజరై, క్రీడాకారులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను విన్నారు. స్టేడియంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి అవకాశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఖమ్మం డివైఎస్ఓ సునీల్ రెడ్డి గారు, స్టేడియం ఇంచార్జ్ చిన్ని గారు, బ్యాడ్మింటన్ కోచ్ సునీల్, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుల కలలకు పుంజులు కట్టే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందనే నమ్మకాన్ని మంత్రులు వ్యక్తం చేశారు.

## ముళ్ళ చెట్లతో నిండిన సాగర్ కాలువ పట్టించుకోని సిబ్బంది

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్టు10



తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామం నుంచి పినపాక వైపు వెళ్తున్న సాగర్ కాల్వలో నీరు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది కాల్వ మొత్తం ముళ్లపొదలతో నిండి ఉండడంతో దిగువన ఉన్న రైతులకు నీరు చేరుకోవడం కష్టంగా మారింది పంట సమయం దగ్గరైన నేపథ్యంలో అధికారులు నీళ్లు వదిలే సమయం ఆసన్నమైన కాలువలో చెత్త తొలగించని సిబ్బందిపై దిగువ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు ప్రభుత్వం నీరు విడుదల చేస్తున్న కాల్వ సరిగ్గా లేకుండా ఉండటంతో దిగువన ఉన్న రైతులకు నీరు చేరుకోవడం లేదు దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్య తీసుకుని కాల్వపై ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి దిగువ రైతులకు నీరు అందేలా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

## డా.ప్రవీణ్ కుమార్'ను సన్మానించిన పెబ్బేరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 10:

తెలంగాణ భవన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పెబ్బేరు మండల్ బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామీ, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, బిఆరెస్ సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్, ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య మాజీ ఎంపిటిసి సభ్యులు శివ శంకర్ గౌడ్ , బీసుపల్లి ముదిరాజ్, గోనెల సహదేవు, గొడుగు.శాంతన్న ఎద్దుల.వెంకటేష్, ఎం ఆర్ పిఎస్ అధ్యక్షులు గుడిసె వేణు బృందం, కంచిరావుపల్లి శివ, రంగాపూర్ గ్రామానికి చెందిన యువకులు మిద్దె గణేష్, కేశవులు, కిషోర్, శివ, రఘు, శివ, రమేష్, మిద్దెరాజు, తదితరుల పాల్గొన్నారు.

# మాసాయిపేటలో ఘనంగా బోనాల ఊరేగింపు











వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,10 (తెలంగాణ పత్రిక):

శ్రావణమాసం పురస్కరించుకొనిమాసాయిపేట్ గ్రామంలో ఆదివారం నాడు మహంకాళి అమ్మవారికి బోనాలఊరేగింపు ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు అనంతరం భక్తులు మాట్లాడుతూ శ్రావణమాసం పరిష్కరించుకొని ప్రతి ఏటా అమ్మవారికి ఓడి బియ్యం, సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది గ్రామంలో కుల సంఘాల వారిగా మహిళలు పెద్ద ఎత్తున శివసత్తుల కోలాటాలు, పోతురాజు విన్యాసాలతో అమ్మవారికి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మధుసూదన్ రెడ్డి నాగరాజు మాజీ ఎంపీటీసీ సిద్ధి రామ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ నాగరాజు పవన్ ఉదండపురం నర్సింలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

-పతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు..
-మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
-ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం..
-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి..
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 10 ( తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో ఆదివారం రూ.1 కోటి 10 లక్షల నిధులతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల తోపాటు మహిళా సంఘ భవనం, అప్పన్నపేటలో కామన్ సర్వీస్ సెంటర్ ని స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షల పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అరె సంతోష్, సందవేణి రాజేందర్, చింతపండు సంపత్, కాలబోయిన మహేందర్,నుగుల్లా మల్లయ్య,ఏడ్లి శెంకర్,బొంకురి అవినాష్,ముత్యాల నరేష్,జెడల రాజు,వేరేశం, రాజు,శ్రీనివాస్,శ్రీకాంత్ శ్రీనివాస్, నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజిల బియ్యం అందజేత



జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక )

జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గవ్వల మల్లేష్ మృతి చెందారు.గవ్వల మల్లేష్ కుటుంబానికి ఆదివారం పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొన్కల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, గంగన్న యాదవ్ , కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస బోనాల పండుగ

నేరేడుచర్ల: ఆగస్టు 10 తెలంగాణ పత్రిక



నేరేడుచర్ల మండల పరిధిలో దాచారం గ్రామంలో ఆదివారం రోజు ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా గ్రామకంఠంలో ఉన్నటువంటి బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి గడి మైసమ్మకు తదనంతరం ముత్యాలమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి పూజా కార్యక్రమాలు మాజీ వైస్ సర్పంచ్ చింతకుంట్ల కళింగ రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అని రెడ్డి మధుసూదన్ రెడ్డి సిరికొండ వెంకటరావణ్ కొండేటి అరవింద్ రెడ్డి జోగి రెడ్డి ఎస్ కె సైదులు చింతకుంట్ల వెంకటరెడ్డి నర్సిరెడ్డి సిరికొండ లక్ష్మణ్ మందడి సత్యం రెడ్డి గోడ్డేటి రాములు గ్రామ పెద్దలు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు సాయంత్రం నాలుగు గంటలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పాడిపంటలు ఆయురారోగ్యములు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.

# నేడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి పర్యటన

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)







కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో సోమవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే పాల్గొననున్నట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్మ శేషిరెడ్డి తెలిపారు. 20 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రజా ఆరోగ్య ఉప కేంద్ర భవనం ప్రారంభోత్సవం, 13 లక్షల 50 వేలతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సవం,10 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ, రెండు లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం మరియు కొత్తగా వచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్చాలలో జరిగే కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శేషి రెడ్డి తెలిపారు.

## దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి..!

దుబ్బాక, ఆగస్టు10 (తెలంగాణ పత్రిక):



దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. దుబ్బాక పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక పి.ఎ.సి.ఎస్ వైస్ చెర్మన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ లు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు దుబ్బాక నియోజకవర్గంకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయని కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శలకు దిగడం జరుగుతుందని విమర్శించారు. ఎంపీగా 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు దుబ్బాక నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని బహిరంగంగా ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కేవలం కొంతమంది నాయకులకే తొత్తుగా వ్యవహరించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దళిత మంత్రులపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు నర్మేట యేసురెడ్డి, మండల అధ్యక్షుడు కొంగర రవి, రామలింగేశ్వర స్వామి ఆలయ చెర్మన్ రాజిరెడ్డి, యూత్ జనరల్ సెక్రటరీ ఆకుల భరత్, తునికి సురేష్, మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మట్టా కిషన్ రెడ్డి, పర్శరాములు, దేవుని రాజు, గడ్డం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు గడీల జనార్దన్ రెడ్డి, గుండా శంకర్, చెక్కపల్లి పద్మయ్య, ఏలూరి కమలాకర్, బీమ్ రావు,వెంకటాచారి, మహిళా నాయకురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట ఆగస్టు 10 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వీధి,నెక్కొండ రోడ్డు,లో గల నూతన అత్యధిక సౌకర్యాలతో నిర్మితమైన వెంకటేశ్వర(మల్టీస్పె షాలిటీ) హాస్పటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మెరుగైన వైద్యం కోసం వరంగల్ హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా డాక్టర్ వజ్జసాగర్ డాక్టర్ సంపత్ ఆలోచన తత్వాం బాగుందని కొనియాడారు. డాక్టర్ వజ్జాసాగర్ డాక్టర్ సంపత్ ల ఆధ్వర్యంలో 50 పడకలు గల వెంకటేశ్వర ఆసుపత్రి అత్యాధునిక వైద్య సేవలతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు భవిష్యత్తులో హైదరాబాద్ వరంగల్ వెళ్లకుండా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తామని అన్ని రకాల ఇన్సూరెన్స్



సౌకర్యాలతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందిస్తామని జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ జనరల్ సర్జరీ వివిధ అది నీకు పరికరాలతో మెరుగైన వైద్యం అందిస్తామని నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని



వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల్ ,భారతి , డాక్టర్ జేయుడు, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ మనోజ్ లాల్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

గుండాల ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక).

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను పురస్కరించుకుని, మండల కేంద్రంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగలో భాగంగా, ముత్యాలమ్మ తల్లిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచారు. పండుగలో భాగంగా మహిళలు తలలపై బోనాలను పెట్టుకుని, డప్పు వాయిద్యాల మధ్య ప్రదర్శనగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.





# తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు



(తెలంగాణ పత్రిక ఆగస్టు 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది.ఈ పండుగ బంజారా సంస్కృతి,సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత.ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని,వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కమిటీ సభ్యులు మాజీ ఎం పి పి బానోత్.శ్రీనివాస్, జర్పుల.వీరన్న,బి.రామారావు,బి.వస్యా,బి.నెహ్రూ,బి.రవి,డి.లాలు,డి.రాములు,బి.శోభన్,డి.వీర న్న, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఎర్రజెండా అండగా ఉంటుంది

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య**

అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు 10(తెలంగాణ పత్రిక ):-

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఎర్రజెండా అండగా ఉంటుంది అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు.ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం మున్సిపాలిటీ కార్యదర్శి కాటంరాజు గౌడ్ ఆధ్వర్యంలో రాగన్నగూడలో ఈదులకంటి అనురాధ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య ముఖ్య అతిదిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని అన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం బీహార్లో ఓట్ల తొలగింపు,జిమ్ముకుల ద్వారా అధికారంలోకి రావడం కోసం



అనేక కుట్రలు చేస్తుందని అన్నారు.దొంగ ఓట్ల ద్వారా ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు.జిల్లాలో అధికార పార్టీ అండదండలతో ప్రభుత్వ భూముల భూకబ్జాలతో భూ కబ్జాదారుల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు.పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఎర్రజెండా అండగా నిలబడుతుందని అన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అనేక ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.చివరకు స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించలేనటువంటి దుస్థితికి మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని అన్నారు.బీసీల రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాల సమస్యలు,భూ కబ్జాల పైన అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు.అనంతరం ఈనెల 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణయ్య,వట్టి విజయ,శివ ప్రసాద్,శ్రీకాంత్,భాస్కర్,నాగేశ్వరరావు,సుందరమ్మ,దుబ్బ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని పునః పరిశీలించాలి

**-మండల అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం సందీప్**

వాంకిడి. ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కొమురం భీం జిల్లా వాంకిడి మండలం అంబేద్కర్ యువజన సంఘ నాయకులు దుర్గం సందీప్ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాత రోస్టర్ పాయింట్లలో మాల మరియు మాల అనుబంధ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కోసం ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి ఏ కార్యక్రమం జరిగిన రాష్ట్ర నుంచి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సమావేశానికి హాజరయ్యే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయ



సంఘాలతో మాల సంఘాల నేతలు ఒక్కరై రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ తొలగించే పోరాటం చేయాలని ఈ పోరాటంలో జిల్లా నుంచి మరియు వాంకిడి మండలం నుంచి ముందు వరుసలో ఉండి మద్దతు ఇస్తామని ఆయన సమావేశంలో తెలిపారు.

**వర్గీకరణ చట్టాన్ని సవరణ చేయాలి**

రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని మరోసారి పునః పరిశీలన చేసి ఈ చట్టంలోని లోపాలను సవరించి మాల మరియు మాల అనుబంధ (26 కులాలు) కులాలకు 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు వచ్చే విధంగా చూడాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేస్తూ అదేవిధంగా వర్గీకరణ చట్టాలను సవరించక పోతే రానున్న స్థానిక పంచాయితీ మరియు పరిషత్ ఎన్నికల్లో మాలలతో పెట్టుకుంటే ఏ విధంగా ఉంటుందో చూపిస్తామని 2027 /28 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ జేఏసీ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అంబేద్కర్ సంఘం మాల నాయకులు రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని రాష్ట్ర మాల సంఘ జేఏసీ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అంబేద్కర్ సంఘం మాల నాయకులు రాజేంద్రప్రసాద్, జాడే మారుతి, సెల్వట్కర్ కమలాకర్ ప్రశాంత్ కొయ్యల మహేష్, ఉన్నారు..

# 42% రిజర్వేషన్ల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

నకిరేకల్ :

జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఏ బూర్జువా పార్టీలకు లేదన్నారు. ప్రస్తుతం ఓట్ల రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంవత్సరం పాటు కుల గణన పేరుతో సమగ్ర సర్వే చేసిందన్నారు. ఆ సర్వేలో బీసీలు 56%, ఎస్సీలు 17%, ఎస్టీలు 10%, ఓసీలు 10%, ఏ కులము కాదని 3% మంది ఉన్నారన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చి గవర్నర్కు పంపించారన్నారు. అనంతరం ఆ ఆర్డినెన్స్ ను రాష్ట్రపతి వద్దకు పంపించగా బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లు ముస్లిమ్స్ ను తొలగించాలని బిల్లు పాస్ కాకుండా నిలిపివేసిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ముస్లిమ్స్ ను బీసీలుగానే పరిగణిస్తున్నారని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, తెలంగాణలో మరొక



న్యాయంగా కేంద్ర ప్రభుత్వం విభజించి పాలిస్తున్నదని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఒంటె పాక కృష్ణ, పాలడుగు పరమేష్, గింజల లక్ష్మి, గుడుగుంట్ల బుచ్చిరాములు, షాబాద్ బిక్షం రెడ్డి, మర్రి ఎల్లయ్య, పాలడుగునరసింహ, సిరికొండ శివ, చౌగోని రాములు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, ఆగస్టు10(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండల లింగంపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ తండ్రి రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# ప్రయాణికులపై ఆర్టీసీ చార్జీల మోత

**-ఓ ప్రయాణికుని ఆవేదన**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 10(తెలంగాణ పత్రిక)




హైదరాబాద్ కు అదనంగా 30 నుంచి 50 రూపాయల పెంపు అదును చూసి దెబ్బ వేయడం అంటే ఇదేనేమో ఓ వైపు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న ప్రభుత్వం అదే రీతిలో పురుష ప్రయాణికులపై అదనపు భారాన్ని మోపుతూ ఖజానాను నింపుకునేందుకు చర్యలు చేపట్టింది పండుగలు వచ్చాయంటే జేబులకు తూట్లు పడే విధంగా ఆర్టీసీ చార్జీల మోతను మోగిస్తున్నారు. ప్రయాణికులు ఊహించని రీతిలో ఏకంగా 30శాతం నుంచి 40శాతం మేర చార్జీలను పెంచి అదనపు భారాన్ని మోపుతున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రెండు మూడు రోజుల పాటు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందని భావించిన తెలంగాణ ఆర్టీసీ చార్జీల పెంపునకు తెరలేపింది. జహీరాబాద్ పటానుచెరు,ల మధ్య ఏకంగా 30 నుంచి 50 రూపాయలు పెంచారని , ఆదివారం ఓ ప్రయాణికుడు పటాన్చెరు నుంచి జహీరాబాద్ టికెట్ తీసుకొగా కండక్టర్ ఏకంగా 180 రూపాయలు టికెట్ కొట్టడం జరిగిందని వ్యక్తి ఆవేదన వ్యక్తం చేస్తు,సాధారణ రోజుల్లో దాదాపుగా 110 నుంచి 130 రూపాయలు ఉండగా పండుగ సందర్భంగా ఏకంగా 50 రూపాయలు పెంచడానికి ప్రయాణికులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఓవైపు ఉచిత ప్రయాణం అంటూనే మరోవైపు చార్జీలను ఇష్టానుసారంగా పెంచడం దేనికి నిదర్శనమని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా జహీరాబాద్ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో సైతం చార్జీలను పెంచారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే రాఖీ పౌర్ణమి సందర్భంగా నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆడపడు చులు తమ రాకపోకలు సాగించడంతో పలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్సుల కొరతతో తీవ్ర ప్రయాణికులు ఇబ్బందులు కూడా పడుతున్నారు బస్సుల రాక కోసం గంటల తరబడి నిరీక్షించడం జరుగుతుందని మహిళలు పురుషులు ప్రయాణికులు అవేదన చెందుతున్నారు.

# రైతు బీమా - నమోదుకు 13.08.2025 చివరి తేదీ

రాయికోడ్ ప్రతినిధి ఆగస్టు 10(తెలంగాణ పత్రిక)



05-06-2025 నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన రోఫర్ పట్టు హోల్డర్ల వివరాలు ఆధారంగా పాత/కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ/నమోదు జరుగుతుంది 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు రెండు తేదీలు కలుపుకొని) ఉన్నవారు మాత్రమే అర్హులు

నమోదు కోసం రైతు తప్పక ఈ పత్రాలు ఒరిజినల్ మరియు జీరోక్స్ కాపీలను తీసుకురావాలి

1. రైతు ఆధార్ కార్డు 2. భూమి పట్టా పాస్‌బుక్ 3. నామినీ ఆధార్ కార్డు
4. రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫామ్ రైతు తప్పక హాజరు కావలెను. (వాట్సప్ ద్వారా కానీ ఇతర వ్యక్తుల ద్వారా డాక్యుమెంట్ పంపుతాము మేము చాలా దూరంలో ఉన్నాము ఇంత తక్కువ సమయంలో మేము రాలేము అని దయచేసి భీమ చేయండి అని అడగొద్దు రైతు తప్పక వొచ్చి సంతకం చేయాలి భూమి కలిగి ఇంకా రైతు బీమా నమోదు చేయని రైతుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయి. దయచేసి సంప్రదించండి ఎం సారిక మండల వ్యవసాయ అధికారి రాయికోడ్

# ముత్యాలమ్మ దేవాలయానికి రంగులు వేయించిన బూరుగు ప్రవీణ్

**-బూరుగు ప్రవీణ్ ను అభినందించి సన్మానించిన గ్రామస్తులు**

దేవరుప్పుల, ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బూరుగు ప్రవీణ్ తమ సొంత ఊరిపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని ముందస్తుగా గ్రామదేవత ముత్యాలమ్మ గుడికి రంగులు వేయించి దేవత మూర్తుల చిత్రపటాలను ఆర్టిస్టుతో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బూరుగు ప్రవీణ్ ను అభినందించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్య యాదవ్ బట్ట యాదగిరి బట్ట బలరాములు బట్ట కొండయ్య బట్ట సైదులు బట్ట పరశురాములు వంగాల మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ ట్రీ.. సేవ్ ఎర్త్.. అనే నినాదంతో సైకిల్ యాత్ర

చారకొండ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా మైదుకూరు మండలం బస్వాపురం గ్రామానికి చెందిన యువకుడు కార్తీక్ ఫిబ్రవరి 6 న తన ఇంటి నుండి సేవ్ ట్రీ సేవ్ ఎర్త్ అనే నినాదంతో సైకిల్ యాత్ర చేపట్టాడు. యాత్రలో భాగంగా కార్తీక్ చారకొండ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం తన సైకిల్ యాత్ర కొనసాగుతుందని అన్నారు. మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరమని, అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, కర్ణాటక, గోవా, ఒడిశా రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర కొనసాగించి 4,200 కిలోమీటర్లు పూర్తి చేశానన్నారు. భారతదేశ వ్యాప్తంగా పర్యావరణ పై ప్రజల్లో చైతన్యం పరిచి తన సైకిల్ యాత్రను ముగిస్తానని తెలిపారు. అనంతరం చారకొండ నుంచి నల్గొండ జిల్లా దేవరకొండ వైపు తన సైకిల్ యాత్ర కొనసాగించారు.